SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	ఏజంటుద్వారా రు. పై.
1 సంవత్సరానికు	62-00	44-00
6 నెలలు	31-00	22-00
3 నెలలు	15-50	11-00
1 నెల	5-25	3-75

మేనేజరు, ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 247

విజయవాడ, మంగళవారం 10-12-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

రత్నపుష్టి లేహ్యం
బలహీనత వలన పురుషులు కన్నా స్త్రీలు, దేహములు శుష్కించి, కీళ్ళనొప్పులు కలిగి, పనిచేయలేకుండా నిరుత్సాహులు కలిగి జీవితాన్ని కోల్పోయి బాధపడుచున్నారు. వీరి గుణమునకు మా అయుర్వేదౌషధాలతో కల్పించబడినది. వెల రూ. 10 లు. అయుర్వేదౌషధం
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి.బి. నెం 300. 19, పురుషప్పమొదలి వీధి, మౌంట్ రోడ్ సమీపం, మద్రాసు-1. టెలి నెం. 37533

హర్యానాలో 16 మంది కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.లు ప్రతిపక్షంలో చేరిక

శర్మ నాయకత్వాన సంయుక్త విధాయక్ దళ్ ఏర్పాటు

బన్సీలాల్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌కు 41 మంది శాసనసభ్యుల విజ్ఞాపన

చండీఘర్, డిసెంబర్ 9:

శ్రీ భగవత్‌దయాళ్ శర్మ వర్గానికి చెందిన 16 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు కాంగ్రెస్ నుంచి రాజీనామా ఇచ్చి, ప్రతిపక్షంలో చేరారు. ఇందువల్ల హర్యానా శాసనసభలో కాంగ్రెస్ పార్టీ బలం 32 తగ్గిపోయింది.

కాంగ్రెస్‌నుంచి విడిపోయిన శాసనసభ్యులు ప్రతిపక్షంలో కలసి యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి, శ్రీ భగవత్‌దయాళ్ శర్మను ఫ్రంట్ నాయకునిగా ఎన్నుకున్నారు.

కొత్తగా ఏర్పడిన యూ ఫ్రంట్‌కు శాసన సభలో 43 మంది సభ్యులు ఉన్నారు. తమ పార్టీకి చెందిన మరో ముగ్గురు కాంగ్రెస్ శాసన సభ్యులను ప్రభుత్వం నిలోదించిందనీ, అందువల్ల వారు చండీఘర్ చేరలేక పోయారనీ శ్రీ శర్మ ఆరోపించారు.

కొత్త యునైటెడ్ ఫ్రంట్‌కు "సంయుక్త విధాయక్ దల్" అని నామకరణం చేశారు. దల్‌లో జనసంఘం, విశాల హర్యానా పార్టీ, భారతీయ క్రాంతిదల్, రిపబ్లికన్ పార్టీ, స్వతంత్ర పార్టీ, ఇండిపెండెంట్లు ఉన్నారు.

గవర్నర్‌కు దళ్ సభ్యులు 41 మంది విజ్ఞప్తి

కొత్తగా ఏర్పడిన హర్యానా సంయుక్త విధాయక్ దల్‌కు చెందిన 41 మంది సభ్యులు నేడు గవర్నర్ శ్రీ బి. ఎస్. చక్రవర్తిని కలిసి కొని, బన్సీలాల్ మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేయాలనీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయునానికి దల్ నాయకుడు శ్రీ భగవత్ దయాళ్ శర్మను ఆహ్వానించవలసిందనీ కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

బన్సీలాల్ మంత్రివర్గం మెజారిటీ కోల్పోయిందనున, ఆయనను రాజీనామా చేయాలనికోరాలనీ, అందుకుముఖ్యమంత్రి అంగీకరించకపోతే ఆయనను బర్తరఫ్ చేయాలనీ వీరు కోరారు.

గవర్నరును కలుసుకున్న 41 మందిలోను 15 మంది కాంగ్రెస్ అసమ్మతి వర్గీయులు, 26 మంది ప్రతిపక్ష సభ్యులు వున్నారు. వీరు గవర్నరుతో 75 నిముషాలసేపు వున్నారు.

వీరు గవర్నరును కలుసుకున్న అనంతరం వీరికి నాయకత్వం వహించిన శ్రీ బీరేంద్ర సింగ్ విలేకరులతో మాట్లాడుతూ, శాసన సభలో మెజారిటీ వున్న మంత్రివర్గం పరిపాలన సాగిస్తూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం భద్రంగా వుండేట్టు తాను చూడగలనని గవర్నరు హామీ ఇచ్చినట్టు చెప్పారు.

గవర్నరు ప్రకటన

ఈ సమావేశం అనంతరం గవర్నర్ పత్రికల వారితో మాట్లాడుతూ శాసనసభ్యులు చెప్పిన విషయాలను తాను విన్నానన్నారు.

"అన్ని విధాలా యీ విషయాన్ని నేను పరిశీలిస్తాను. ప్రతినిధి వర్గంలో వచ్చిన సభ్యులు ఎంతమందో కూడా నేను లెక్కపెట్టలేదు. నా నివేదికను రాష్ట్రపతికి పంపాలో వద్దో, పంపితే ఎప్పుడు పంపాలో పరిశీలిస్తాను. నాకు పరిస్థితి తెలుసు" అని గవర్నర్ చెప్పారు.

శ్రీ శర్మ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, "హర్యానాలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టే ప్రశ్నయే లేదు" అన్నారు.

"పటిష్ఠమైన, సుస్థిరమైన ప్రభుత్వాన్ని మేము ఏర్పాటు చేయగలిగే స్థితిలోనున్న

మిగతా 6 వ పేజీలో

గవర్నరు నివేదిక

కేంద్రం నిరీక్షణ

న్యూఢిల్లీ, డిసెంబరు 9— హర్యానాలో రాజకీయ పరిణామాలను గురించి గవర్నరు నివేదిక కోసం కేంద్ర ప్రభుత్వం ఎదురు చూస్తున్నది.

హర్యానా పరిస్థితిని పరిష్కరించంలో కేంద్ర ప్రభుత్వం త్వరపడి వ్యవహరించే సూచనలు ఎక్కడా కనిపించడం లేదు.

"రాష్ట్రపతిపాలన విధించరాదు"

పార్లమెంటులో ప్రతిపక్షాల వాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 9:

హర్యానాలో రాష్ట్రపతి పాలనను విధించరాదనీ వాగ్దానాన్ని కేంద్రమంత్రి వర్గం నుంచి పొందడానికి పార్టీ మంత్రులలోని ప్రతిఎత్తులు నేడు పలు యిత్నం చేశాయి.

శ్రీ భగవత్‌దయాళ్‌శర్మ నాయకత్వాన ఏర్పడిన సంయుక్త విధాయక్‌దళ్‌కు కొత్త మంత్రివర్గ నిర్మాణానికి అవకాశమివ్వాలని పార్లమెంటు ఉభయ సభలలోని ప్రతిపక్ష నాయకులు వాదించారు. రాష్ట్రపతిపాలనను విధిస్తే, సహించమని హెచ్చరికలు చేశారు.

లోక్‌సభ వీరామ సమయం తర్వాత సమావేశమైన వెంటనే జనసంఘం నాయకుడు శ్రీ ఎ.బి. వాజపాయ్ మాట్లాడుతూ హర్యానాలో హటాత్తుగా విచిత్ర పరిణామాలు సంభవించాయని, బన్సీలాల్ మంత్రివర్గం మెజారిటీని కోల్పోయిందని, శ్రీ శర్మ నాయకత్వాన ఏర్పడిన మెజారిటీ పక్షం గవర్నరును కలుసుకుని శ్రీ బన్సీలాల్ రాజీనామా తీసుకోవాలి లేదా ఆయనను బర్తరఫ్ చేయాలని కోరారని చెప్పారు. అయితే హర్యానాలో గవర్నరు పాలన ప్రవేశపెట్టగలరనే ఆందోళనకరమైన వార్తలను తాను విన్నానని, దానివిషయమే దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ నేడు లేదా రేపు ఒక ప్రకటన చేయాలనికోరారు. ఈయన వాదనను ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ ఎస్.ఎం. జోషి బలపరిచారు.

దీనిపై సభాపతి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ హర్యానా పరిణామాలను గురించి తాను పత్రికలలో కొన్ని వార్తలు చూచామని, "అక్కడ ఏదో గోల్‌మాల్ జరుగుతూ ఉంది. ఏమి అవుతుందో వేచి చూద్దాం" అన్నారు. అయితే అక్కడ రాష్ట్రప్రభుత్వం అనేది ఉన్నదని, ప్రభుత్వ రీత్యా అంతా మామూలుగానే ఉన్నట్టు కనిపిస్తున్నదని, రేపు ఏమి జరిగేది తెలియదు కనుక, ఆ విషయం ఇప్పుడు చర్చకు రానియవలదని, పరిణామాలు ఒక కొనుకువచ్చినతర్వాతచూచుకోవచ్చునని అన్నారు

ఆంధ్రసచిత్ర వారపత్రిక
సంక్రాంతి ప్రత్యేక సంచిక
ఆకర్షణలు!
ఫిలిం బాక్సాఫీస్
వనితాలోకం పోటీ ప్రకటన
సినీతారల వ్యాసం
ప్రత్యేక వ్యాసం, కార్టూన్లు
ఇంకా ఎన్నో!
ఎక్కువ పేజీలు - వెల మామూలే!



బ్రిటిష్ మంత్రి శ్రీ ఎం. స్టీవార్ట్ ఈనెల 6 వ తేదీన శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిని కలుసుకొని సంభాషించారు

నక్సలైట్లకు వ్రాసిన లేఖలు ధృవపడితే చైనా ఎంబసీపై చర్య

లోక్‌సభలో మంత్రి భగత్ హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 9

చైనా రాయబార కార్యాలయం సమాచార శాఖాధికారి కన్నూర్ జిల్లా (కేరళ)లోని పిక్రిలీ బజ్‌వాడ అయిన పి కె బాలకృష్ణకు లేఖలు వ్రాసిన విషయం ధృవపడితే చైనా రాయబార కార్యాలయంపై భారతప్రభుత్వం "తగినచర్య" తీసుకోగలుగుతుందని విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు.

ఆ లేఖల వ్యవహారం గురించి ప్రభుత్వం దర్యాప్తు జరుపుతోందని శ్రీ భగత్ తెలియచేశారు.

శ్రీ కె. నారాయణరావు (కాం) ప్రభృతులు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు శ్రీ భగత్ జవాబిస్తూ, చైనా రష్యన్ వ్యవహారాలను పర్యవేక్షించే వ్యవహారాల మంత్రిత్వ శాఖకు నివేదించడం జరిగిందని అయితే ఆయన ఈ లేఖలు వ్రాయబడినదో లేదో ధృవీకరించలేదనీ, ఖండించనూ లేదనీ చెప్పారు.

కేరళలోని కెర్రలిస్టుల కార్యకలాపాలలో పెకింగ్ అధికారుల జోక్యం వున్నదనడానికి ఈ లేఖలు తిరుగులేనటువంటి నిదర్శనమని శ్రీ నారాయణరావు తన తీర్మానంలో పేర్కొన్నారు.

వార్తా పత్రికలు ఆ లేఖలను ఈ పాటికే ప్రచురించినందువల్ల అవి నిజమైనవో కావో

మిగతా 2 వ పేజీలో

ప్రయాణీకుల బస్సుపై దాడి

హైదరాబాద్, డిసెంబరు 9: అత్వాపురం, నెల్లిపాకలమధ్య ప్రయాణికులబస్సుపై మొన్నటి రోజున దోపిడీదారి 50 మంది నిటారు బస్సుపై ఆపి సర్పంచ్‌ని నలుగురు ప్రయాణికులను గాయపరచారని భద్రాచలంనుంచి అందిన వార్త తెలియ చేస్తున్నది.

గాయపడినవారిని అనుపత్రిలో చేర్చారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దౌర్జన్యం అణచివేతకు అన్ని రాజకీయపక్షాల సహకారం

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి: ప్రభుత్వం అప్రమత్తంగా వున్నదని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ డిసెంబర్ 9:

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న దౌర్జన్యచర్యలను అణచివేయడానికి ప్రభుత్వంతో అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని నేడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మరొకమారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం మాత్రం అప్రమత్తంగానే వున్నదని ఆయన పేర్కొన్నారు. శ్రీకాకుళం, నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, కర్నూలు మరికొన్ని జిల్లాలలో ఇటీవల జరిగిన సంఘటనలన్నింటి గురించి సభ్యులు లేవనెత్తిన సావధాన తీర్మానాలకు సమాధానాలు ఇస్తూ ముఖ్యమంత్రి పై విధంగా వివరించారు.

ప్రజలందరూ ఈ విషయమై గట్టిగా నిలబడ్డారనీ ఆయన పేర్కొన్నారు.

శ్రీకాకుళంజిల్లాలో జరిగిన సంఘటనలపై శ్రీ మరో నిందితుడైన(రాం) ప్రభృతులు, శ్రీ అన్నదాత మాదిరెడ్డి (నక్సలైట్) ప్రభృతులు ప్రతిపాదించిన రెండు వాయిదా మోషన్లు, నిరుద్యోగులపై జరిగిన లాఠీ ఛార్జీలతో 79 మందిని, నెల్లూరుజిల్లా, కుప్పంలో 58 మందిని అరెస్టు చేయడం ఉదంతాలపై ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీకాకుళంజిల్లా, పిప్పుగుడెం, నిప్పా పరిసరాల్లో, ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి అక్కడ అదుపులో వున్నవి. ఎనిమిదిమంది, బయటి ఆందోళనకారులు ఇంకా లోపలనే ఉన్నారు.

(మిగతా 8వ కాలంలో)

చెరుకు ధర టన్నుకు రూ.100 లకు తగ్గదు

మంత్రి శ్రీ జగ్జీవనరాం ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబర్ 9

దేశంలో ఎక్కడా చెరకుధర క్వింటాలుకు రూ. 10 లకు తక్కువ వుండదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్జీవనరాం నేడు లోక్‌సభలో ప్రకటించారు.

చక్కెర నిధానంపై సభవారి చర్చకు ఆయన సమాధానమిస్తూ ఈ లేఖలు చట్టరీత్యా చెరకు ధర నిర్ణయించారని, చక్కెర ఫ్యాక్టరీల ఉత్పత్తిలో 70 శాతం రికవరీ, 30 శాతం స్వల్పగానూ వచ్చినందువలనూ ప్రస్తుతం అమలులోనున్న నిధానాన్ని కూలంకషంగా పరిశీలించి అనంతరం తగు ధరను నిర్ణయించినదని కూడా అన్నారు.

ఎగుమతులు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: 1968-69లో 19 నెలల కాలంలో మూడవ వంతైన మన్నుపులు మామిడి రాలేనని అంచనా వేయబడింది 1968 ఏప్రిల్—నవంబరు మధ్య కాలంలో 672.3 కోట్ల రూపాయల విలువైన ఎగుమతులు జరిగాయని, వాణిజ్యశాఖ మంత్రి శ్రీ సయ్యద్ అహ్మద్ షరీఫుద్దీన్ రాజ్యసభలో చెప్పారు.

వినోదపు పన్ను సవరణ బిల్లు

శాసనసభ ఆమోదం: ప్రేక్షకులపై కాక యజమానులపై జరిమానా విధింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 9: వినోద కార్యక్రమాల నిర్వాహకులు లేదా సినిమా థియేటర్ యజమానులు టికెట్లు అమ్మేటప్పుడు ఉచిత అనుమతి పత్రాలు చెప్పకూడా ఇవ్వకుండ వినోదపుపన్ను విధించడం జరుగుతుంది.

ఈ లోపాలను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెచ్చిన సవరణతోసహా నేడు వినోదపుపన్ను సవరణ బిల్లును రాష్ట్రశాసనసభ ఆమోదించింది.

అంతేగాకుండా నేడు ముఖ్యమంత్రి తెచ్చిన కొత్త సవరణవల్ల టికెట్‌గాని, ఉచిత అనుమతి పత్రంగాని లేకుండా ఎవరైనా ప్రేక్షకుడు వినోదకార్యక్రమం లోపలికి వస్తే అలాటి జరుగుతున్న శిక్షకు వినోదకార్యక్రమ నిర్వాహకుడు లేక థియేటర్ యజమానియే భరించవలసి ఉంటుంది.

మొదట సవరణబిల్లు సభలో ప్రవేశపెట్టిన ప్రకారం టికెట్‌గాని ఉచిత అనుమతి పత్రంగాని లేకుండా ప్రేక్షకుడు వస్తే అలాటివైన రు 50లు జరిమానా విధించ ప్రభుత్వం సంకల్పించింది. నేడు తెచ్చిన సవరణ ప్రకారం టికెట్‌లేకుండాగాని వినోదపుపన్ను విధించబడిన ఉచిత అనుమతి పత్రంగాని లేకుండా వినోదకార్యక్రమం ఆవరణలోకి ప్రేక్షకుడు వస్తే జరిమానా వేయరూపాయల వరకు నిర్వాహకుడుగాని లేక థియేటర్ యజమానిగాని చెల్లించవలసి వుంటుంది. అంటే యీ నేరానికి బాధ్యత ప్రేక్షకునిపై నుంచి తొలగించబడినట్టన్న మాట. జరిమానా ప్రేక్షకులపై విధించే విధంగా మొదట్లో వచ్చిన బిల్లులు సభలోని అన్ని పక్షాల సభ్యులు నిరసన తెలుపుతూ యీ నేరం బాధ్యతను థియేటర్ యజమానిపై లేక వినోదకార్యక్రమ నిర్వాహకునిపై విధించమని వాదించిన విషయం పాఠకులకు తెలిసినదే.

సినిమా థియేటర్‌లోగాని, లేక వేరే వినోద కార్యక్రమాలలోగాని, పనిచేసే సిబ్బంది కుటుంబాలను మాత్రం వినోదపుపన్ను లేకుండా ఉచిత అనుమతి పత్రాలద్వారా పోలుకానివ్వాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రతిపాదించిన సవరణను సభ తిరస్కరించింది.

ఈ సవరణను వోటింగ్‌కు పెట్టగా అనుకూలంగా 36, ప్రతికూలంగా 74 వోట్లు వచ్చాయి.

సినిమా ప్రదర్శకులకు లైసెన్సు లభించాలంటే అవేర్ప్రభుత్వకాలంలోనూ తిరగవలసి వస్తున్నదని శ్రీ దుర్గదవీరరాఘవరావు (డి. ఎస్) అనగా యీ యిబ్బంది ప్రభుత్వ దృష్టిలో ఉన్నదని దీని పరిష్కారానికి ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి జవాబులిచ్చారు.

—:o:—

మందు పేరుతో మత్తు పదార్థాలు

హైదరాబాద్, డిసెంబర్ 9: ఆయుర్వేదం అనేపేరులో సీసాలలో మత్తుపదార్థం వరంగల్ జిల్లాలో బహిరంగంగా అమ్మబడుతున్నదని చెబుతూ నేడు శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ఒక్కగా నలు వేసినందు సీసా ఒకటి సభలో చూపించారు.

సేవ కాలం తరువాయి

నేరస్థులు సిగ్గుపడలేదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ రజబ్‌అలీ (అతివాద కమ్యూ.) ప్రభృతుల తీర్మానానికి సమాధానమిస్తూ, పోలీసు జనరల్ ఇన్‌స్పెక్టరు ఖమ్మంజిల్లా వర్లపూడి గ్రామంలో దాడి జరిపారనడం వాస్తవం కాదని ముఖ్యమంత్రి చెప్పారు. దీనిపై అతివాద కమ్యూనిస్టు సభ్యులు ఆక్షేపణ తెలియజేశారు.

తాను చేసిన ఆరోపణను ఋజువు చేయలేకపోతే, శాసనసభ్యత్వానికి రాజీనామా చేస్తానని శ్రీ రజబ్‌అలీ సవాలు చేశారు. సబ్ ఇన్‌స్పెక్టరు దాడి చేశారని ఋజువు చేస్తే మీరు రాజీనామా చేస్తారా అని ఈ సభ్యుడు కోపంతో దిగ్గలగా అడిగారు.

సభాపతి : మీరు ముఖ్యమంత్రి ఇచ్చిన సమాధానానికి సంతృప్తి చెందితే రాజీనామా చేయగలరేమో కాని, వారు (ముఖ్యమంత్రి) మీ మాత్రం అంత లేకనా రాజీనామా చేస్తారనడం కోపం పొడబాటు. (సభలో నవ్వులు)

సభ్యులు అధికారులపైన ఈ తరహా ఆరోపణలు చేసినప్పుడు, ఆయా జిల్లా కలెక్టర్ల చేత వివరణ జరిపించడం సబబు అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న అన్నారు.

సభాపతి ముఖ్యమంత్రి వైపు తిరిగి 'నీలైతే ఇటువంటి సంఘటనలను గురించి సంబంధంలేని అధికారి చేత వివరణ జరిపిస్తూ ఉండడం మంచిది' అని అన్నారు.

హెచ్చరిక
మీ వూరికే వస్తున్నాడు!
భయంకర బడాచోర్

నేటి పంచాయితీ రాజ్‌నుండి సమితి, జిల్లా పరిషత్ రాష్ట్రాల వరకు ప్రజాపాలన పేరుతో ఇటు ప్రజలను అటు ప్రభుత్వాని దోపిడి చేస్తూన్న పెద్దమనుష్యుల అరాచకాలను కళ్లకు కట్టినట్లు చూపే ఉత్తమ సాంఘిక చిత్రం అని ఆబాలగోపాలం మెచ్చుకుంటున్న చిత్రం
ఎ.ఎన్.సినైనొ సీనియర్స్ సమర్పిస్తున్నారు
సుగంధి ఫిక్చర్స్
గ్రామదేవతలు
దర్శకత్వం సి.యస్.రావు B.A.Lit. * సంగీతం పెండ్యాల * నిర్మాతలు బాబ్బి బాబు
కెమెరా రిజీ
VIJAYA
H. O. RANGA

వాయిదాలనెల్లింపుపై ట్రాన్సిస్టర్
రు. 320 విలువగల
ప్రపంచ ప్రఖ్యాత షి
వల్ డికెన్స్ 3 బ్యాండ్
ఆల్ వర్ల్డ్ పోర్టబుల్
ట్రాన్సిస్టర్ నెలకు రు.10 వాయిదాలలో
పన్నితాన్ని పొందండి. ప్రతి గ్రామములోని
పట్టణములోను పంపగలము. నేడే వ్రాయండి.
JAPCO, (E-10)
P.O. Box 1382, Delhi-6.

పుస్తకములు

శ్రీ రాఘవేంద్ర సెమీడల్ పెండ్లి బ్యాండులో
10 పదాలు ఇస్తాము రు. 1—00,
తెలుగు రు. 1—50, హిందీ రు. 1—00,
పోషల్ రు. 1—50, మధుర స్వప్నము
రు. 1—00, ఫిజికల్ సైన్సు రు. 1—25,
కాంపోజిట్ లెక్కలు రు. 2—00, బుక్ కీపింగ్
లెక్కలు రు. 1—75, 7వ తరగతి లెక్కలు
కైడు రు. 3—00.
శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్
విజయవాడ — 1.

గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీ
కోళ్ళఫారమ్ నోటీసు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా గుడ్లవల్లేరు
గ్రామ పంచాయితికి 40 W. క్యూ.సి. బల్బులు
500 గుడ్లు చేయుటకు సీల్డు కొటేషన్లు
తేది 14—12—68 సాయంత్రం 4—00
వరకు స్వీకరించబడును. డిపాజిట్ రు.25/—
చెల్లించవలయును. ఇతర వివరములు ఆఫీసు
నందు తెలుసుకొనవచ్చును.
పి. రామమోహన రావు,
కార్యనిర్వహణాధికారి.

కార్ డైట్ ఫ్యాక్టరీ,
అరువాంకాడు
(సింగరేణి) ఎస్. ఆర్.
No. G/CF/1100/68—69/
MOB. 10000 గాలనుల కపాసిటీ
గల ఒక ప్రెషర్ వెస్సెల్ సప్లయి చేసి,
వెల్డింగ్ పని చేయుటకై సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. షరతులు ఖరీదు
రు. 23,000/— టెండర్లు ఫారములు
మరియు ఇతర వివరములు కావలసినవారు దరఖాస్తుపై ఉచితంగా తేది
30—12—1968 వరకు పొందవచ్చును.
davp 685(362)/68

సిటీ సివిల్ కోర్టు, మద్రాస్
O. S. No. 3487/1968
వాది: ఆర్. శ్రీధరగుప్త,
ప్రతివాది:మూరు నాగిరెడ్డి,బొడ్డి వెంకట్రగ్రామం,
పురస్ మాదివారిపల్లె (కడప తాలూకా,జిల్లా)
(ప్రతివాది తేది 5—6—1965న వ్రాసి
బుచ్చిన ప్రామిసరీ నోటు మీద రావలసిన
రు. 3470.55 రాబట్టుకొనుటకై దాఖలు
చేయబడిన పై దావా మద్రాస్ V వ అదనపు
సిటీ సివిల్ జడ్జి కోర్టు నందు
73—12—1968 తేది ఉ. 11 గంటలకు
వచ్చిన కోర్టుకు హాజరై తనకు అక్షేపణ
గల వివరము తెలుపుటకై వాయిదా వేయ
తీర్పునుపబడి. ఆట్లు చేయనంతట యీ దావా
ఒక్కుపక్షంగా విచారింపబడి,తీర్మానింపబడును.
మెసర్స్ పి. వెంకటస్వామి అండ్
పి. కె. శివనుబ్రహ్మణ్యం
వాది తరఫు అడ్వకేట్లు

భారత ప్రభుత్వము
కేంద్ర బొగ్గుగనుల
సంక్షేమస్థాన కమిటి,
ధనబాద్.
టెండరు నెం. 8/68

ఈ క్రింద తెలుపబడిన వస్తువులకు, పై కమిటి ప్రామిసరీ నోట్సు, ధనబాద్ పోస్టు, ధనబాద్ జిల్లా నందున్న తన ఆఫీసు నందు 1968 డిసెంబరు 21 వ తేది మధ్యాహ్నము 12—30 గంటల వరకు అర్హతలుగలిగి, ఆమోదింపబడిన గవర్నమెంటు కంట్రాక్టరులు నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించుచున్నది. అదే దినము సాయంత్రము 4 గంటలకు హాజరై యున్న టెండరర్లు యెదుట తెరిచెదరు.

1. మైన్సు లెక్కల్యూలేషన్, సింగరేణి (ఎ. పి.) యందలి నివాస గృహములకు నీటి సరఫరా మరియు శానిటరీ ఇన్స్టలేషనులు యేర్పాటు చేయుట.
ఎస్టిమేటు ఖరీదు రు. 35000.
ధరావత్తు డబ్బు రు. 875.

2. మైన్సు లెక్కల్యూలేషన్ సింగరేణి (ఎం.పి.) యందు రోడ్లు, డ్రైనేజి మరియు కల్వర్టులు నిర్మించుట.
ఎస్టిమేటు ఖరీదు రు. 29,700.
ధరావత్తు డబ్బు రు. 743.

టెండరు ఫారములను జూపరించి టెండరు లోపము, మైన్సు లెక్కల్యూలేషన్, పి. ఓ. రామవరం ఖమ్మంజిల్లా (ఎ.పి) నందు గాని లేక కమిటీ ప్రామిసరీ ఆఫీసు నందు గాని ఒక్కొక్క టెండరు డాకుమెంటుకు రు. 10/— చెల్లించి పొందవచ్చును. (ఈ డబ్బు తిరుగు జమకాదు.)
davp 691(37)68

భారత నౌకా దళ వారోత్సవాలు

నేటినుంచి వారంరోజులపాటు నౌకలను చూడవచ్చు ఏలు

(ఆంధ్రప్రభ బ్యూరో)

విశాఖపట్నం, డిసెంబరు 9: భారత నౌకాదళం నేటినుంచి వారోత్సవాలు జరుపుకుంటోంది. ఈ నౌకాదళ వారోత్సవాలు డిసెంబరు 8వ తేదీనుంచి 15 వరకు వారం రోజులపాటు జరుగుతాయి. ఈ వారం రోజులలో నౌకా ప్రదర్శనకు సందర్శకులు "ఓపెన్ డే" చొప్పున రోజులలో 1.30 నుండి 4 వరకు ప్రదర్శనకు వస్తారు. ఆయా రోజులలో ప్రజలు నౌకలను చూడవచ్చు. నౌకాదళ ప్రజలు మన్య ఆయుధాలతో ప్రదర్శనలు ఇస్తారు. నౌకలలో ఉన్న సౌకర్యాలు, మరియు విద్యాసాలు చూపుతారు.

ఈరోజు తరగతి ఇవ్వడం యుద్ధ నౌకలు, యుద్ధనౌకలు, జలాంతర్గాములలో ఇవి ప్రదర్శనలు జరుగుతాయి. ఇవి ప్రజలు నౌకాదళంలో ఉన్నవారి కుటుంబాలవారు చూడవచ్చు. ఆయా నౌకలలో ఉన్న సౌకర్యాలు, మరియు విద్యాసాలు చూపుతారు.

ఇందులకు 38 వ్యక్తుల బృందాలు మద్రాసు నౌకాశ్రయంలోని శ్రీలంక ఓడరేవు నౌకాశ్రయం, 71 వ్యక్తుల బృందాలు ఒకటి బొంబాయి, 71 వ్యక్తుల బృందాలు ఒకటి కొచ్చిలో ఉన్నవారు ఈ నౌకలను చూడడానికి అవకాశం ఇస్తారు.

శ్రీలంక, మరియు కొచ్చిలో (ఎ.క) నౌకలు ఈ ప్రదర్శనకు వస్తాయి. ఇవి ఈ నౌకలు ఇక్కడ ఉన్నవారు. శ్రీ ఎన్. ఎస్. ఎస్. ప్రసాదరావు (ఎ. ప) ఇవి ప్రదర్శనకు ఏర్పాటు చేస్తారు. ఇవి ఈ నౌకలు ఇక్కడ ఉన్నవారు.

శ్రీ పైలంగ్ పి. కె. కృష్ణమూర్తి (స్వ) ప్రభుత్వం వారు నౌకాదళం కనుగుణంగా ఆయుధాలు సేకరించాలని అన్నారు. శ్రీ అన్నాజెట్టి బడ్జెట్ సమావేశాలు (రాం) నీటిపారుదల అభివృద్ధి నిధులనేది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది, ప్రాజెక్టులు కట్టడమంటే పేరాలం పనులుచేసే స్థితి పద్ధతులుండేది కాదని అన్నారు.

శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు (ఉప) పంతధార ప్రాజెక్టును గోదావరిపాలం పెట్టడానికే ఈ బిల్లు వచ్చి వున్నదని, లచ్చిడు బిల్యం అవుతే అమ్మాని ప్రసాదం అన్నట్టు ఈ బిల్లు వచ్చుదని అన్నారు. శ్రీ చింతలపాటి భావయ్యచౌదరి (రాం) డెల్టా రైతులు బాగా సంపాదించుకొన్నారు కనుక, భరించే స్థితిలో వున్నా రన్నారు. శ్రీ గుంటూరు బాపయ్య (అ. క) పన్నులలో వృంగి కృషిన్నున్న రైతులకు ఇది మరింత భారం కాగలదని అన్నారు.

శ్రీ కొంజేటి రోశయ్య (స్వ) ఈ బిల్లుకు లుప్పుడు ఒప్పుకొంటే రేపు పరిమ్మతులక కూడా ఒక బిల్లు తెస్తారేమోనన్న అనుమానాన్ని వ్యక్తపరిచారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. శ్రీ బత్తుల కృష్ణమూర్తి (అ. క) రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు కాలాంతే వారు విరాళం లుస్తే దానిని కనుతాపమనడం వారి మనస్సులపై ఒత్తిడి, మిగతా 34 శాతం జనంపై ప్రత్యక్ష ఒత్తిడి కాగలదని, ప్రభుత్వం వేరకానితనానికి ఇది నిదర్శనమని అన్నారు.

శ్రీ ఎస్. డి. ప్రసాదరావు (అ. ప) ఇవి ద్రవ్యానికి సంబంధించిన బిల్లుగనుక, ఆర్థిక వివరణ సభకు అందదేయాలని లక్ష్మణ తెలుపగా సభ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆనందం ప్రోసు పుచ్చారు.

రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు సమాధానమిస్తూ, ప్రభుత్వం అదాయం అంతా ఉద్యోగుల జీతాలకు, ఋణాలపై వడ్డీలు చెల్లించడానికే సరిపోతున్నదని, అందువల్ల నీటివసరులు, అభివృద్ధి పనులకు లేని చోట ఈ అభివృద్ధి విరాళాల సేకరణద్వారా నీటిపారుదల పనులు, రైతులు కోరినవి చేయాలనేది ప్రభుత్వం అభిమతమని అన్నారు. ఏళ్ళతరబడి ఆలస్యం కాకుండా రైతులకు త్వరగా మేలుచేయడానికి ఉద్దేశించినదని అన్నారు.

మంత్రి ఈ బిల్లును ఉపసంహరించుకొని పోరాటలేదు. కనుక ప్రభుత్వ నైతికత అసమ్మతి సూచకంగా సభనుండి (ప్రతిపక్ష సభ్యులంతా వెళ్ళిపోవున్నట్లు, ఎనిమిదు సభ్యులు శ్రీ వి. రామారావు ప్రకటించారు. దానిలో (ప్రతిపక్ష సభ్యులందరూ సభనుండి నిష్క్రమించారు. తరువాత బిల్లు ఆమోదింపబడింది.

శాసనసభ ఆమోదించిన రీతిని ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణా ప్రాంత భూమిపరిపాలన బిల్లును కూడా సభవారు ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు పరుగులను బిల్లుపై చర్చ ప్రారంభం కావటంతో సభ రేపు ఉదయం 9—30 గంటలకు వాయిదా పడింది.

నీటిపారుదల అభివృద్ధి పథకాలు

బిల్లులు శాసనసభలో ఆమోదం: సభనుండి ప్రతిపక్షాల నిష్క్రమణ

(ఆంధ్రప్రభ బ్యూరో)

హైదరాబాదు, డిసెంబరు 9: ప్రాజెక్టులు కట్టడమంటే పేరాలు పనులు చేయడం కాదు, నీటిపారుదల అభివృద్ధి పథకాలు అమలుపరిచి రైతులకు లాభం చేకూర్చడమే అసలైన అభివృద్ధి పథకాలు అవుతాయి. అట్టి అభివృద్ధి పథకాలు అమలుపరిచి రైతులకు లాభం చేకూర్చడమే తమ లక్ష్యమని వారు తెలిపారు.

ఇవి రైతులు ఆమోదించిన పథకాలు కనుక, ఇవి ఎలాగైనా నెరవేరుతాయి, రైతులకు లాభం కలుగుతుందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ అన్నారు.

ఇవి రైతులు ఆమోదించిన పథకాలు కనుక, ఇవి ఎలాగైనా నెరవేరుతాయి, రైతులకు లాభం కలుగుతుందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ అన్నారు.

ఇందులకు 38 వ్యక్తుల బృందాలు మద్రాసు నౌకాశ్రయంలోని శ్రీలంక ఓడరేవు నౌకాశ్రయం, 71 వ్యక్తుల బృందాలు ఒకటి బొంబాయి, 71 వ్యక్తుల బృందాలు ఒకటి కొచ్చిలో ఉన్నవారు ఈ నౌకలను చూడడానికి అవకాశం ఇస్తారు.

శ్రీలంక, మరియు కొచ్చిలో (ఎ.క) నౌకలు ఈ ప్రదర్శనకు వస్తాయి. ఇవి ఈ నౌకలు ఇక్కడ ఉన్నవారు. శ్రీ ఎన్. ఎస్. ఎస్. ప్రసాదరావు (అ. ప) ఇవి ప్రదర్శనకు ఏర్పాటు చేస్తారు. ఇవి ఈ నౌకలు ఇక్కడ ఉన్నవారు.

శ్రీ పైలంగ్ పి. కె. కృష్ణమూర్తి (స్వ) ప్రభుత్వం వారు నౌకాదళం కనుగుణంగా ఆయుధాలు సేకరించాలని అన్నారు. శ్రీ అన్నాజెట్టి బడ్జెట్ సమావేశాలు (రాం) నీటిపారుదల అభివృద్ధి నిధులనేది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది, ప్రాజెక్టులు కట్టడమంటే పేరాలం పనులుచేసే స్థితి పద్ధతులుండేది కాదని అన్నారు.

శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు (ఉప) పంతధార ప్రాజెక్టును గోదావరిపాలం పెట్టడానికే ఈ బిల్లు వచ్చి వున్నదని, లచ్చిడు బిల్యం అవుతే అమ్మాని ప్రసాదం అన్నట్టు ఈ బిల్లు వచ్చుదని అన్నారు. శ్రీ చింతలపాటి భావయ్యచౌదరి (రాం) డెల్టా రైతులు బాగా సంపాదించుకొన్నారు కనుక, భరించే స్థితిలో వున్నా రన్నారు. శ్రీ గుంటూరు బాపయ్య (అ. క) పన్నులలో వృంగి కృషిన్నున్న రైతులకు ఇది మరింత భారం కాగలదని అన్నారు.

శ్రీ కొంజేటి రోశయ్య (స్వ) ఈ బిల్లుకు లుప్పుడు ఒప్పుకొంటే రేపు పరిమ్మతులక కూడా ఒక బిల్లు తెస్తారేమోనన్న అనుమానాన్ని వ్యక్తపరిచారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. శ్రీ బత్తుల కృష్ణమూర్తి (అ. క) రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు కాలాంతే వారు విరాళం లుస్తే దానిని కనుతాపమనడం వారి మనస్సులపై ఒత్తిడి, మిగతా 34 శాతం జనంపై ప్రత్యక్ష ఒత్తిడి కాగలదని, ప్రభుత్వం వేరకానితనానికి ఇది నిదర్శనమని అన్నారు.

శ్రీ ఎస్. డి. ప్రసాదరావు (అ. ప) ఇవి ద్రవ్యానికి సంబంధించిన బిల్లుగనుక, ఆర్థిక వివరణ సభకు అందదేయాలని లక్ష్మణ తెలుపగా సభ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆనందం ప్రోసు పుచ్చారు.

రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు సమాధానమిస్తూ, ప్రభుత్వం అదాయం అంతా ఉద్యోగుల జీతాలకు, ఋణాలపై వడ్డీలు చెల్లించడానికే సరిపోతున్నదని, అందువల్ల నీటివసరులు, అభివృద్ధి పథకాలు లేని చోట ఈ అభివృద్ధి విరాళాల సేకరణద్వారా నీటిపారుదల పనులు, రైతులు కోరినవి చేయాలనేది ప్రభుత్వం అభిమతమని అన్నారు. ఏళ్ళతరబడి ఆలస్యం కాకుండా రైతులకు శీఘ్రంగా మేలుచేయడానికి ఉద్దేశించినదని అన్నారు.

మంత్రి ఈ బిల్లును ఉపసంహరించుకొని పోరాటలేదు. కనుక ప్రభుత్వ నైతికత అసమ్మతి సూచకంగా సభనుండి (ప్రతిపక్ష సభ్యులంతా వెళ్ళిపోవున్నట్లు, ఎనిమిదు సభ్యులు శ్రీ వి. రామారావు ప్రకటించారు. దానిలో (ప్రతిపక్ష సభ్యులందరూ సభనుండి నిష్క్రమించారు. తరువాత బిల్లు ఆమోదింపబడింది.

శాసనసభ ఆమోదించిన రీతిని ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణా ప్రాంత భూమిపరిపాలన బిల్లును కూడా సభవారు ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు పరుగులను బిల్లుపై చర్చ ప్రారంభం కావటంతో సభ రేపు ఉదయం 9—30 గంటలకు వాయిదా పడింది.

హిందూ మత ప్రచారానికి రేడియో కేంద్రం

తిరుపతిలో నెలకొల్పాలని శాసనసభలో సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 9: హిందూమత ప్రచారానికి తిరుపతిలో ఒక ప్రత్యేక రేడియో ప్రసార కేంద్రాన్ని నెలకొల్పాలని డెమొక్రాటిక్ గ్రూప్ సభ్యులు శ్రీ అగరాల ఈశ్వరరెడ్డి మరి శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో సూచించారు.

సమీపంలో క్రైస్తవ మత ప్రచారానికి ఒక ప్రత్యేక రేడియో కేంద్రం వున్నదని, హిందూమత ప్రచారానికి కూడా ఒక ప్రత్యేక రేడియో కేంద్రం వుండాలని ఆయనఅన్నారు.

హిందూమత ప్రచారానికి రేడియో కేంద్రాన్ని నెలకొల్పే ఆలోచన లేదని, జనసంఘం శాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ బాపూజీ అన్నారు.

తిరుపతిలో రేడియో ప్రసార కేంద్రాన్ని నెలకొల్పే విషయంలో ప్రభుత్వానికి విముఖత వున్నట్టు కనిపిస్తోంది. రేడియో కేంద్రాన్ని నెలకొల్పడానికి సహకారం చేస్తామని తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం వారు ప్రభుత్వానికి తెలియ చేయలేదని కూడా తెలియజేశారు.

హైదరాబాదు, విజయవాడ రేడియో కేంద్రాల ప్రసార శక్తిని పెంచుటకు వీలవడానికి, వీళ్ళ, కడప కేంద్రాలను పూర్తి రేడియో కేంద్రాలుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

ఒక కేంద్రం పూర్తి రేడియో కేంద్రంగా మార్చడం కనుకా ఆయనతో ప్రసార కేంద్రాన్ని నిర్మాణం తెలుపగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని మంత్రి అన్నారు.

బొంబాయిలో చెవి గూబ మార్చిడి!

బొంబాయి, డిసెంబరు 9: ఇటలీ రెండు గుండెమార్పిడి శస్త్రచికిత్సలు చేసిన సంగతి తెలిసిందే. ఆధునిక శస్త్రచికిత్సలో చెవిగూబ మార్చిడి శస్త్రచికిత్సను విజయవంతంగా చేశారు. ఇటీవల ప్రయత్నించిన ప్రయోగంలో ఇది మొదటిదిగా చెప్పబడుతున్నది.

ముంబై ఎలిఫాంటా ఆస్పత్రి ఆధ్వర్యంలో జరిగిన ఏకోపాధ్యాయ ఆపరేషన్ బృందానికి ఇది సాధ్యమైనది. ఈ సంగతి ఇక్కడ ఆస్పత్రి వర్గాలు మీడియాకు వెల్లడించినట్లు ఆకాశవాణి వార్తలు తెలిపాయి.

రోగి ఎడమ చెవి గూబ పాక్షికంగా మాత్రమే తొలగించి, మరొక రోగి నుండి తీసిన గూబ ముక్కను అతికించారు. ఈ ఆపరేషన్ ఇరవై నిమిషాలు పట్టిందని వైద్యులు తెలిపారు.

(యు.ఎన్.ఐ.)

అందరినీ సంప్రదించే కొత్తజిల్లా ఏర్పాటు

రెవిన్యూమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 9: గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలను విభజించి ఒక కొత్త జిల్లాను ఏర్పాటుచేసే ముందు, శాసనసభ్యులను, ఇతర ప్రజానాయకులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సంప్రతిస్తుందని రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు శాసన సభలో హామీ ఇచ్చారు.

ప్రభుత్వానికి కొత్తజిల్లా ఏర్పాటు విషయంలో అందిన విజ్ఞప్తులను మూడు జిల్లాల కలెక్టర్లకు వారి అభిప్రాయం కోరుతూ పంపామని, కర్నూలు, నెల్లూరు జిల్లాల కలెక్టరులు పంపిన అభిప్రాయాలు, రెవిన్యూ బోర్డువారిపరిశీలనలోవున్నవని మంత్రిఅన్నారు. గుంటూరు జిల్లా కలెక్టరు అభిప్రాయం కూడా అందిన తరువాత, కొత్తజిల్లా ఏర్పాటు విషయంలో రెవిన్యూబోర్డు ఒక పథకాన్ని తయారు చేస్తుందనీ, ప్రభుత్వం దీనిని పరిశీలించి, సంప్రతింపులు జరిపాకనే ఒక నిర్ణయానికి వస్తుందనీ శ్రీ రాజు అన్నారు.

అంతకుముందు కొత్తజిల్లా ఏర్పాటుపై ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ సి. హెచ్. వెంకయ్య, కర్నూలు జిల్లా విభజనకు జిల్లాలో ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా వున్నదనీ, జిల్లా విభజన ఏ ప్రాతిపదికపై జరుపుతున్నారో తమకు అర్థం కావడం లేదనీ అన్నారు.

కర్నూలుజిల్లా విస్తీర్ణంలో పెద్దదయిన ఎడ్డికీ, జనాభాలో చిన్నదనీ, అదేవిధంగా గుంటూరు జనాభాలో పెద్దదనీ, విస్తీర్ణంలో చిన్నదనీ అన్నారు.

ప్రభుత్వం కనుక జిల్లాలను పునర్వ్యవస్థీకరించాలంటే, రాష్ట్రంలోని అన్ని జిల్లాలను గూర్చి ఆలోచించాలని ఆయన అన్నారు.

కాంతిలాల్ దేశాయ్ ఆస్తులు స్వార్జితం

మొరార్జీ కుటుంబానికి కాదని లోక్‌సభలో సహాయమంత్రి పంత్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 9: ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ కుమారుడైన శ్రీ కాంతిలాల్ దేశాయ్ ఆస్తులు స్వార్జితమేగాని, పూర్వీకులు ఆస్తులుండి సంపాదించినవి కావు అర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ పంత్. ఎంతో మేధావులతో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా పార్లమెంటులో సమాధానమిచ్చారు.

అయితే, వ్యాపారం, ఉద్యోగం చేసిన వారెవరైనా శ్రీ కాంతిలాల్‌కు, అయిన సహాయం చేసినట్లయితే అట్టి వివరాలు ఇవ్వగలరని, ఆదిలక్ష్మి విజయగారిని ఎవరైనా ప్రశ్నించి తగిన సమాధానం ఇవ్వగలరని శ్రీ పంత్ సభకు చెప్పారు.

ఉపప్రధాని హిందూ అవిభక్త కుటుంబంలో పర్సు అన్నా రాదా అనీ, అలాగే అయిన పక్షంలోనా అన్నదానికి సమాధానమిస్తూ ఆదిలక్ష్మి విజయగారి ఆస్తులు వేరు. అన్ని ఆయిన లేదనీ అతనిని అడిగినట్లయితే, ఆదిలక్ష్మి విజయ కేవలం ఉద్యోగి. ఆమె ఆయిన లేదనీ అతనిని అడిగినట్లయితే, ఆదిలక్ష్మి విజయ ఆస్తులు వేరు. అన్ని

హర్యానా కాంగ్రెస్ వ్యవహారం :

రాజీనామాకు అనుమతి వర్గం నిర్ణయం

తమ వైఖరి తిరుగులేనిదని భగవత్ దయాళ్ శర్మ ప్రకటన

చండీఘర్, డిసెంబరు 9 :

కాంగ్రెస్ పార్టీనుండి వైదొలగాలనే హర్యానా కాంగ్రెస్ అనుమతివర్గం నిన్న రాత్రి జరిపిన సమావేశంలో నిశ్చయించింది. ఈ విషయాన్ని అనుమతివర్గం నాయకుడు శ్రీ హరిదయాల్ శర్మకు కుడిభుజమైన శ్రీ మహాబీర్ సింగ్ సాగర్ విలేఖరులకు తెలిపారు.

నిన్న సాయంత్రం హర్యానా ప్రతిపక్ష శాసనసభ్యుల సమావేశంలో కాంగ్రెసు తిరుగుబాటుదారుల నాయకుడు శ్రీ భగవత్ దయాళ్ శర్మ ప్రసంగిస్తూ కాంగ్రెసు నుండి రాజీనామా చేయాలన్న తమ నిర్ణయం తిరుగులేనిదని చెప్పినట్లు తెలుస్తున్నది.

నిన్న రాత్రి తిరుగుబాటుదారుల సమావేశం జరిగిన తరువాత శ్రీ గంగాసాగర్ పిలిచిన సమావేశంలో ప్రసంగిస్తూ తమ పక్షం రాజీనామా చేయనున్నట్లు శ్రీ భగవత్ దయాళ్ శర్మ నేటి ఉదయం రాంచండిగఢ్ ప్రకటన చేయగలరని పేర్కొన్నారు.

తాను చేయగలిగింది లేదన్న మొరార్జీ ప్రకటన

అవధాని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న అహ్మదాబాద్‌లో ప్రసంగిస్తూ 19 మంది హర్యానా శాసనసభ్యులు కాంగ్రెసునుండి వైదొలగినప్పుడు విషయమై తాము చేయగలింది ఏమీ లేదని తెలిపారు.

హర్యానా వ్యవహారాలలో తాము జోక్యం కలుగజేసుకోవటం లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేశాయ్ చెప్పారు. ఈ విషయమై నిర్ణయం గైకొనవలసింది కాంగ్రెస్ అధ్యక్షుడేనికూడ ఆయన అన్నారు.

రాష్ట్రపతి పాలనకు ముఖ్యమంత్రి సుముఖత

హర్యానాలో రాష్ట్రపతి పాలన విధించాలంటూ రాష్ట్రపతికి సిఫార్సు చేయవలసిన దేనా గవర్నరుకు సలహా ఇచ్చే విషయమై ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ పరిశీలన జరుపుతున్నారని తెలుస్తున్నది.

కేంద్ర కాంగ్రెసు నాయకులలో చర్చ జరుపనున్నారు శ్రీ బన్సీలాల్ ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు.

రాష్ట్రపతి పరిపాలన గురించి రాజ్యాంగ నిబంధనలలో శ్రీ బన్సీలాల్ చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది. శాసనసభలో మెజారిటీ కోల్పోతే ముఖ్యమంత్రి సలహాను గవర్నర్ పాటించవలసిందేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్రపతి పాలనకే సిఫార్సు చేయాలని భావిస్తే నేటి ఉదయం అనుమతివర్గంవారు కాంగ్రెసునుండి విడిపోతున్నట్లు ప్రకటన చేయకముందే ముఖ్యమంత్రి తన సలహాను గవర్నర్‌కు తెలుపగలరట.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 9 : అస్థిరంగా ఉన్న హర్యానాలో రాజకీయ పరిస్థితిపై చర్చ జరుపటానికి నేటి ఉదయం కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు అత్యవసర సమావేశం జరుపుతుంది.

బొంబాయినుండి తిరిగి వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న ఈ విషయాన్ని విలేఖరులకు తెలిపారు.

హర్యానాలో ఏర్పడిన రాజకీయ అస్థిరత ప్రభావంమధ్యంతరఎన్నికలుజరగనున్నరాష్ట్రాలలో, ముఖ్యంగా పంజాబ్‌లో ప్రసరించగలదనే భావం వ్యాపించింది. ఈ కారణంగా హర్యానా కాంగ్రెస్‌లో విభేదాలు సర్దుబాటు చేయడానికి మరొకసారి ప్రయత్నాలు జరుగుతాయట.

కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకొనుటకై న్యూఢిల్లీ వచ్చిన హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ నిజలింగప్ప నైతికపరమైన నిర్ణయానికి తాము కట్టుబడి ఉండగలమని ప్రకటించారు. మంత్రివర్గానికి పదవీకాలం పొడిగించే విషయమై శ్రీ భగవద్దయాల్ శర్మ తన నిర్ణయాన్ని వాయిదా వేసిన అంశాన్ని పరిశీలకులు ప్రత్యేకంగా గమనించారు.

విలేఖరులతో కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రసంగిస్తూ హర్యానాలో రాజకీయ పరిస్థితి ఆస్థిరంగా ఉన్నదనీ, కాంగ్రెసుకు సంబంధించినంతవరకు ప్రమాదకరం కాకపోవచ్చునని అన్నారు.

ప్రధాని, ఉపప్రధానులతో చర్చించిన అనంతరం కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం సమయం నిర్ణయిస్తారు.

వారణాసిలో నిషేధాజ్ఞలు

వారణాసి, డిసెంబరు 9 : బెనారస్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో డిసెంబరు 6 నుండి అమలులో ఉన్న నిషేధాజ్ఞలను ఇప్పుడు మహాపౌరక్, కంటోన్మెంట్ ప్రాంతాలకుకూడా విస్తరించారు.

ఈ ప్రాంతాలలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు అమలులో ఉంటుంది. విశ్వవిద్యాలయంలో మాత్రం నిషేధాజ్ఞలు రెండు నెలల పాటు అమలులో ఉంటాయి.

విద్యార్థుల అల్లర్ల ఫలితంగా ఈ నిషేధాజ్ఞలు జారీ చేశారు.

పాఠశాలల స్థాయినుండే భూగోళ శాస్త్ర బోధన

ఆత్మారామ్ సూచన: ఢిల్లీలో 21వ ప్రపంచ భూగోళ మహాసభలు పరిసమాప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 9: ప్రపంచ భూగోళ చరిత్రను గూర్చి భావి పౌరులు సమగ్రంగా తెలుసుకొనడానికై పాఠశాలల స్థాయినుండే భూగోళశాస్త్రాన్ని బోధించాలని నిన్న ఇక్కడ ముగిసిన 21వ భూగోళశాస్త్ర మహాసభలో ప్రసంగిస్తూ భారత శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సంస్థ డైరెక్టర్ డా. ఆత్మారామ్ అన్నారు.

8 రోజులుండి ఇక్కడ జరిగిన 21వ ప్రపంచ భూగోళ మహాసభ నిన్న సమాప్తమైంది. 22వ మహాసభను కెనడాలోని మాంట్రియల్‌లో 1972లో జరపాలని నిర్ణయించారు.

22వ మహాసభ తమ దేశంలో జరిపించటానికి సోవియెట్ యూనియన్ గట్టిగా ప్రయత్నించింది. అయితే ఈ అంశంపై జరిగిన రహస్య వోటింగులో కెనడాకు అనుకూలంగా 20 వోట్లు, సోవియెట్ యూనియన్‌కు అనుకూలంగా 16 వోట్లు వచ్చాయి.

1972లో జరిగే మహాసభలలో సుమారు 3000 మంది ప్రతినిధులు పాల్గొనగలరని తాము ఆశిస్తున్నట్లు కెనడా ప్రతినిధి తెలిపారు. ఢిల్లీలో జరిగిన మహాసభకు సుమారు 1300 మంది ప్రతినిధులు హాజరైనారు.

ఇకపై జరిగే మహాసభలలో రాజకీయ విభేదాల ప్రసక్తి లేకుండా ప్రపంచంలోని శాస్త్రవేత్తలందరూ పాల్గొనటానికి అనుమతి ఇవ్వాలని అధ్యక్ష పీఠంపండి మహాసభ అధ్యక్షుడు ప్రొఫెసర్ చటర్జీ ప్రతిపాదించిన తీర్మానం ఆమోదింపబడింది.

ఇటువంటి తీర్మానం ప్రతిపాదించవలసిన అవసరం ఏమిటో వెంటనే తెలియరాలేదు. తీర్మానంపై వోటింగు జరుగగా కేవలం ఒక్క ప్రతినిధి మాత్రమే ప్రతికూలంగా వోటు చేశారు. ఆఫ్రికా రాజ్యాలలో ఒకదానికి చెందిన తెల్లజాతీయుడు ఇతడు. తన పేరుపై జయటపెట్టడానికి ఇచ్చగించని ఈ ప్రతినిధి మహాసభ అనంతరం విలేఖరులతో ప్రసంగిస్తూ, లాటిషియాను మహాసభలకు అప్పగిస్తే తమ ప్రభుత్వ వైఖరి ఏలా ఉంటుందో తాము చెప్పజాలమని అన్నారు.

ప్రొఫెసర్ చటర్జీ స్వదేశంలో అంతర్జాతీయ భూగోళ మండలి అధ్యక్షుడుగా ఎన్నికైన ప్రొఫెసర్ లాస్లిస్పిక్స్ (సోవియెట్) ప్రసంగిస్తూ అంతర్జాతీయ భూగోళమండలి త్వరలో పునర్వ్యవస్థీకరించబడుతుంది అని తెలిపారు.

1000 పత్రాలకు పైగా సమర్పించబడిన ఢిల్లీ మహాసభ అత్యంత జయప్రదంగా జరిగింది అని ఆయన అన్నారు.

అధ్యక్షపదవి విరమణ చేస్తున్న ప్రొఫెసర్ చటర్జీ సేవను మహాసభలో కొనియాడారు.

కున్నిక్కాల్ నారాయణన్ లొంగుబాటు

కేరళ నక్సల్‌బరీ వర్గం నాయకుడు

తిరువూర్, డిసెంబరు 9: తెల్లవారి, పూలపల్లి పోలీసు స్టేషన్లపై దాడులు జరిపించిన నక్సల్‌బరీ కమ్యూనిస్టు వర్గం అగ్రనాయకుడు శ్రీ కున్నిక్కాల్ నారాయణన్ నిన్న సాయంత్రం యిక్కడ పోలీసులకు లొంగిపోయారు.

గత కొద్ది రోజులుగా పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. ఆయన భార్య శ్రీమతి మందాకినీనారాయణన్, కుమార్తె అజిత గత వారం వైనాడ్‌లో నిర్బంధించబడ్డారు.

శ్రీ నారాయణన్ రెండు రోజులక్రితం మారుపేరుతో ఇక్కడ ఒక హోటల్‌లో గది తీసుకున్నారు. ఆయన సమాచారం తెలుసుకొని పోలీసు స్టేషన్‌లోనికి వచ్చి లొంగి పోవాలని చెప్పుకుని లొంగి పోయారు.

శ్రీ నారాయణన్‌ను ప్రస్తుతం పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఆయనను నేడు స్థానిక మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుస్తారు.

తలచేరిలో ఎబ్బు అయిపోయినందువల్ల నేను, భార్య, కుమార్తెతోలలో ఉన్నందున పోలీసు లొంగిపోవాలని తాను నిర్ణయించుకున్నట్లు శ్రీ నారాయణన్ చెప్పారని తిరువేంద్రం నుంచి రాత్రిప్రొద్దుపోయాక అందిన వార్తలు తెల్పుతున్నాయి.

—:o:—

రాజకీయ రాజర్షి రాజాజీ

91 జన్మదినోత్సవ సభలో పలువురి ప్రశంస

విజయవాడ, డిసెంబరు 9: "రాజకీయ రాజర్షి, రాజకీయరంగంలో శిఖరసదృశ మహనీయుడు, బహుముఖప్రతిభాశాలి, రాజనీతి కోవిదుడు, అజాతశత్రువు, సర్వత్రా స్వేచ్ఛా ఉద్యమ నాయకుడు, నిజమైన గాంధేయ రాజకీయుడు, ఆధ్యాత్మిక వాఙ్మయుడు" అని విన్న యిక్కడ రైసుమిల్లర్స్ హాలులో పట్టణ స్వతంత్రపార్టీ ఆధ్వర్యాన జరిగిన రాజాజీ 91వ జన్మదినోత్సవ సభలో పలువురు ప్రశంసించారు.

శ్రీ సీలంరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతనజరిగిన ఈ సభలో క్రీడాయుతులు తేళ్ల కృష్ణమ్మ చౌదరి (అఖిల భారత స్వతంత్రపార్టీ సంయుక్త కార్యదర్శి), శ్రీ ఎం. రామమూర్తి (రాష్ట్ర స్వతంత్రపార్టీ సంయుక్త కార్యదర్శి), డా: డి. లక్ష్మణరావు (సి. ఎస్. పి.), కృష్ణ భారత శాస్త్రి (జన సంఘం) గారలు ప్రసంగించారు.

పట్టణ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ కె. ధర్మరాజు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ గుమ్మిడి రాజగోపాలరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

యు. పి. విద్యార్థుల ఆందోళన విరమణ

లక్నో, డిసెంబర్ 9 : ప్రభుత్వం జరుపుతున్న ఆందోళనను విరమించాలని ఉత్తర ప్రదేశ్ విద్యార్థి, కార్యకరణ సంఘం నిన్న నిర్ణయించింది.

ప్రధాని సమక్షాన్ని తాము నిర్ణయం చేసినట్లు, కార్యకరణ సంఘం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

"కాంగ్రెస్‌లో మండబోను"

భగవత్ దయాళ్ స్పష్టీకరణ

చండీఘర్, డిసెంబరు 9 : హర్యానా తిరుగుబాటు కాంగ్రెసు నాయకుడు శ్రీ భగవత్‌దయాళ్ శర్మ నిన్న సాయంత్రం 27 మంది ప్రతిపక్ష శాసనసభ్యులు పాల్గొన్న ఒక సమావేశంలో ప్రసంగిస్తూ తాను కాంగ్రెసులో ఉండబోవటం లేదని స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

ఈ వేళలో ఆయ ముఖ్యమైన నిర్ణయం తమకు గైకొన్నట్లు శ్రీ శర్మ చెప్పారని.

తిరుగుబాటు కాంగ్రెస్ శాసనసభ్యుల బృంద సమావేశంలో పాల్గొనవలసిందిగా శ్రీ రావుబీరేంద్రసింగ్‌ను, ఇతర ప్రతిపక్ష నాయకులను శ్రీ శర్మ ఆహ్వానించారట.

ప్రతిపక్ష శాసనసభ్యుల సమావేశంలో శ్రీ శర్మ ప్రసంగం విన్న తరువాత ప్రతిపక్ష నాయకులు విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ శర్మ కాంగ్రెసులో ఉండబోరని తమకు గట్టి నమ్మకం కలిగినట్లు చెప్పారు.

(యు.ఎన్.ఐ.)

—o—

విజయవాడలో 'పోర్ట్‌క్లబ్' ప్రారంభం

విజయవాడ, డిసెంబరు 9: విజయవాడలో "పోర్ట్‌క్లబ్" ప్రారంభం చేశారు. ఏటవుర అస్పత్రివద్ద మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ప్రేమ్‌చంద్ అధ్యక్షతన జరిగిన యీ సభలో తిరుపతి పోర్ట్‌క్లబ్ స్థానికులు డా: పి. ఎల్. నారాయణ ప్రసంగిస్తూ, యీ క్లబ్ ఆశయాలను వివరించారు. ప్రజలలో సాంఘిక, ఆహార అలవాట్లలో మార్పు తెచ్చి పోషకశక్తి హెచ్చునాన్నున్న వంటివాటిని అలవాటు చేయటం ప్రజలలో ప్రచారం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. దేశంలో ఆహార కొరతను తీర్చేందుకే కాక, దేశంలో ఎంతో కొరతనున్న ప్రోటీన్లను జంతుమాంసం ముఖ్యంగా పందిమాంసం లభించే చోట్లందరి ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో యిది నాల్గవ పోర్ట్‌క్లబ్ అని యిది వరలో తిరుపతి నెల్లూరు, గుంటూరు పట్టణాలలో "పోర్ట్‌క్లబ్‌లు" పనిచేస్తున్నాయని ఆయన తెలియ జేశారు.

ఈ ఆశయాలను అమలు పరుచటానికి లాభాపేక్షలేని యీ సభ పోర్ట్ ఫలితాలలో ప్రారంభమయింది. విజయవాడ పట్ట అభివృద్ధి బ్లాకు డిప్యూటి డైరెక్టరు డా: సి. పూర్ణచంద్రరావు స్వాగతం పలికారు. గన్నవరం ఫుడ్ ఇన్స్పెక్టరు సుబ్బారావు డా: ఎస్. యస్. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ, మంచి నీరు, జబ్బు రూపుమాపుటకు పందులు గన్నవరం బేకన్ ఫ్యాక్టరీలో పెంచబడుతున్నాయని ఆ ఫ్యాక్టరీ జనవరి నుండి పని ప్రారంభిస్తుందని అందువల్ల యీ పోర్ట్‌క్లబ్‌కు ఆరోగ్యకర పదార్థాలలో తయారుచేయు బన్ను పంచిపెట్టటం అని వాగ్దానం చేశారు.

ఈ పోర్ట్‌క్లబ్‌కు కృష్ణాజిల్లా, కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి (అధ్యక్షులు) శ్రీ ఎస్. పి. ప్రసాద్ (ఉపాధ్యక్షులు), డా: ఎస్. ఎస్. కృష్ణమూర్తి (ప్రధాన కార్యదర్శి), శ్రీ శేషరాజు (కోశాధికారి)గా ఎన్నుకోబడ్డారు. 9 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

—:o:—

కొడైకెనాల్‌లో ఉరి శిక్షలు

శాలిస్బరీ, డిసెంబరు 9 : ఉరిశిక్షవిధించబడి రొడేషియా జైళ్లలో వున్న 118 మంది ఆఫ్రికన్ ఖైదీలలో కొందరి మరణ శిక్షలను రొడేషియా మంత్రివర్గం ఆమోదించిందని మొన్న తెలియ వచ్చింది.

కొంతమంది శిక్షలు అమలు కొంతకాలం వాయిదా నిలువుదల చేస్తారని భావించబడింది కాని వారి సంఖ్య తెలియరాలేదు.

మంత్రివర్గ నిర్ణయంపై నిన్న మంగళవారం రొడేషియా కార్యవర్గ సంతకాలతో ముద్ర పడ్డింది.

పంటల పరిస్థితి ప్రోత్సాహకరం

కేంద్రమంత్రి షిండే ప్రకటన: కేరళ అవసరాలు వీలైనంతగా తీరుస్తామని హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 9

రాజధానిలో నిర్మించిన పరిస్థితులు ఎప్పుడిప్పుడే, ఈ ఎడాది జరిగిన పంటల పరిస్థితి "ప్రోత్సాహకరంగానే" ఉన్నదని కేంద్ర ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న ఇక్కడ చెప్పారు.

ఖరీఫ్‌లో మొదట వర్షాలు ఆలస్యమైనప్పటికీ, ఉత్పత్తి సరఫరా చేయజాలమని ఆంధ్ర బీహార్, బెంగాల్‌వంటి రాష్ట్రాలలో పంటలు చేతికి రాకముందే ధరలు తగ్గుతున్నవనీ కూడా ఆయన చెప్పారు.

కేరళలో వరి పంట పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నట్లు, రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ ఇంచిచిబాబా విన్న తదనంతరం తమకు చెప్పారని శ్రీ షిండే అన్నారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు చేయనివ్వాలన్న ప్రతిపాదనపై నట్టుబట్టవద్దని కేరళ ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ఇది సిద్ధాంతం సంబంధమైన విషయమనీ, అంతర్జాతీయ వాణిజ్యానికి, విదేశాంగ విధానానికి అంతరాయమగ, రాజ్యాంగాన్ని అనుసరించి, అంతర్జాతీయ వాణిజ్యం కేంద్ర ప్రభుత్వం ద్వారా మాత్రమే జరగాలనీ, ఆయన వివరం చేశారు.

కేరళకు సమస్యాత్మక స్థితిలో గోధుమ, బియ్యం సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడుట లేదుంటా కృషి చేస్తుందనీ, గోధుమ, గోధుమ పదార్థాలు సరఫరా చేయడానికి అర్హత లేకపోయినా, ధనిక తులకు అవసరమైన విదేశీద్రవ్యం పరిమితులకు లోబడి వీలైనంత ఎక్కువ ప్రమాణంలో బియ్యం లభించజేయడానికి తాము ప్రయత్నించగలమని కూడా శ్రీ షిండే కేరళకు హామీ యిచ్చారు.

"ఎమర్జెన్సీకి సంబంధించిందంటకు కొన్ని చిక్కులు ఉన్నాయి. కేరళకు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ నుంచి బియ్యం సరఫరా అవుతున్నాయి. ఈ ఏడాది నాట్నకాలంలో నర్సాలు పడుతుందన కేంద్ర నిల్వలకు ఎంతమాత్రం ఆటంకం కలగకుండా కేరళ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి" అని ఆయన వివరించారు.

(యు.ఎన్.ఐ.)

భారత్ తాయ్‌లాండ్ వాణిజ్య ఒప్పందం

బ్యాంకాక్‌లో దినేష్‌చర్చలు

బాంకాక్, డిసెంబరు 9: భారత్ — తాయ్‌లాండ్‌లకు మధ్య వాణిజ్యఒప్పందంపై తాయ్ అధికారులతో భారత వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఇచ్చట చర్చలు జరుపుతారు. ఇట్టి ఒప్పందం ఒకటి కుదుర్చుకొనాలని భారతదేశమే ప్రతిపాదించింది.

తాయ్‌లాండులో ఆరు రోజుల పర్యటన నిర్వహించిన శ్రీ దినేష్‌సింగ్ ఇచ్చటకు వచ్చారు. తాయ్‌లాండ్‌నుండి దిగుమతి కొనుగోలు నిషేధమైనప్పటికీ ఇచ్చటకు అధికారులతో చర్చలు జరుపుతారు.

శ్రీ సింగ్ తాయ్‌లాండ్ ప్రధాని లక్షిక వ్యవహారాల మంత్రితో సంభాషణలు జరుపుతారు.

బ్రిటిష్ రాణికి ఆర్థిక యిబ్బంది

లండన్, డిసెంబరు 9 : బ్రిటిష్ రాణి భూములు ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఆమెకు ప్రత్యేక సంపత్తి రూపే 475,000 పౌండ్లు (అంటే 85.5 లక్షల రూపాయలు) లభించాయి.

ఇంగ్లండ్‌లోని ఈ విషయాన్ని ఎరుగుట్టు ఆర్థిక నిపుణులు రాణికి అంటే ఎలిజబెత్‌కు తెలియజేశారు.

అన్ని ఇబ్బందులు ఎదుర్కొనే వస్తువులు దేశాలపరమే సాంప్రదాయాలన్నగా బ్రిటన్ రాణి నిర్వహించవలసిన పన్ని కార్యక్రమాలను పరిమితిలోనే నిర్వహించవలసి వస్తుంది కూడా.

పన్ని ఇబ్బందులు పరిష్కారానికి ఈ సమస్యాత్మకమైన అంశం గూర్చి రాణి సంప్రదాయాలు ప్రధాని విల్సన్‌లో చర్చలు ఇంత వరకు చర్చించకుండా రాణం నుడువనిలిగారు.

(యు.ఎన్.ఐ.)

ప్రశస్తమైన వస్తువులు కోరువారికి

బ్రైటెక్స్

లేమ్ప్స్ • స్టవ్ • మేన్‌టల్స్



"బ్రైటెక్స్" పేరు — బాగా జ్ఞాపకం ఉంచుకోండి.
గడచిన 30 యేండ్లుగా యీ పేరు శ్రమలేని, చిరకాల సేవకు ప్రత్యామ్నాయ గాంచినది.

డాజిల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్,
108, ధర్మతల వీధి, కలకత్తా-1.

ది హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
100, బషీర్‌బాగ్, హైదరాబాద్-29 (ఎ. పి.)
1968 డిసెంబరు 31 వ తేదీ వరకు మాత్రమే

ది హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారు తమ ఉత్పత్తులను యీ క్రింది విధముగా అమ్మకపు ధరలను ప్రకటిస్తున్నారు :

అన్ని 1కి అమ్మకం ధర

i)	నత్రజనిక్ ఆసిడ్	రూ. 420/- (వేక్)	హోలాలరీ ఎక్స్‌పోర్ట్స్/ఎస్.ఓ. ఆర్. నందు అమ్మకపు పన్ను, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, పార్సిల్ వ్యాగెల్లు లేక టాంకర్లు లోడింగుటకగు ఖర్చులన్నీవేరు.
ii)	సూపర్ ఫాస్ఫేట్ (100 కిలోగ్రాముల ప్యాకింగు)	బోర్డువద్ద రు. 350 అర్ధదుమీద	రూ. 330/- హోలాలరీ ఎక్స్‌పోర్ట్స్/ఎస్.ఓ. ఆర్. వద్ద అమ్మకపు పన్ను & లోడింగ చార్జీలతో వేరే.
iii)	అమ్మోనియం సల్ఫేట్ 14N : 7P ఆయిల్‌కేక్ రూపంలోగల ఫర్టిలైజర్ మిక్స్‌చర్—సాక్ష్యు అయ్యు అయి పోయు వరకు 100 కి. గ్రా. ప్యాకింగులో.	రూ. 500/-	
iv	హెచ్చు డిగ్రీ బడిగల వరకు 8N:10P: 8K తో చేసి అమ్మోనియం సల్ఫేట్ గల ఇతర ఫర్టిలైజర్ మిక్స్‌చర్లు సాక్ష్యు అయి పోయే వరకు 100 కి. గ్రాముల ప్యాకింగులలో.	రూ. 490/-	— డిట్టో —

కంపెనీ రిజిస్టర్ అయిన డిస్ట్రిబ్యూటర్లు (ii)/(iii) & (iv) అమ్మకములకు కమీషనులు/రుసుము పొందగలరు. ఈ క్రింపు తెల్లమీద ప్రత్యేక రిజిస్ట్రేషన్ గాని లేక లెటర్-సీలు రిజిస్ట్రేషన్ గాని ఇవ్వబడదు.

మేనేజింగ్ డైరెక్టర్.

పరాయి రాష్ట్రాలో ప్రభుత్వ లాటరీటికెట్ల విక్రయంపై నిషేధం

కేంద్రం పరిశీలన

హైదరాబాద్, డిసెంబరు 9 : ఒక రాష్ట్రంలో జరిపిన ప్రభుత్వ లాటరీల టికెట్లను మరో రాష్ట్రంలో విక్రయించటం నిషేధిస్తూ త్వరలో కేంద్రం ఒక చట్టం తీసుకురాగలదని తెలుస్తున్నది.

ఈ అంశాన్ని దేశ వ్యవహారాల శాఖ పరిశీలిస్తున్నదనీ, దీనిపై పార్లమెంటులో ఒకటిన్న ప్రతిపాదించబడగలదనీ ఉప ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ నిన్నటి నేల్కొన్నారు.

గుంటూరుజిల్లాలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి చర్యలు

మంత్రి త్యాగరాయణరావు వెల్లడి : చేపల రేవులు లైట్ హౌస్‌లు ఏర్పరచే యోచన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

గుంటూరు, డిసెంబరు 9: గుంటూరు జిల్లాలో సముద్రతీరప్రాంతం ఎక్కువగా ఉన్నందున మత్స్య పరిశ్రమ అభివృద్ధికి విశేషమైన అవకాశాలు ఉన్నాయనీ, తీరజిల్లాలో త్వరలో చేపల రేవులు, లైట్‌హౌసులు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిందనీ, రాష్ట్ర మత్స్యసేవ, మత్స్యపరిశ్రమాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు నిన్న ఇక్కడ తెలియ జేశారు.

గాంధీజీ శతజయంతి సందర్భంగా జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలను గూర్చి చర్చించడానికి జిల్లాసంఘాలు తీరాజ్యమందిరి, పరిషత్తు హాలులో ఏర్పాటు చేసిన సభను శ్రీ సత్యనారాయణరావు ప్రారంభిస్తూ, మహాత్మా గాంధీజీ సముపార్జించిన స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామనీ, ఆయన శతజయంతి సంవత్సరంలో ఆయన ఆశయాన్ని ఒకటైనా చేపట్టి ఆచరించడం అవసరమనీ అన్నారు. ప్రజలను సంస్కరించే బాధ్యత ప్రభుత్వానిది కాదని ఆయన స్పష్టంచేస్తూ, ప్రజలు గాంధీజీ తత్వాలను స్మరించి వైతన్యవంతంకావాలని ఉద్బోధించారు.

శతజయంతి కార్యక్రమాల క్రింద ప్రభుత్వం గ్రాంట్లు ఇచ్చినా ఇవ్వకపోయినా పంచాయితీలు మద్యాలను నుంచి అప్పులు యిప్పించడానికి సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన పిదపనుండి ప్రభుత్వం ఉద్యోగాలనీ, లేదనీ సూచనమాత్రమేనని మంత్రి వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మాట్లాడుతూ గాంధీజీ శతజయంతి సందర్భంగా గ్రామాలలో పనులు కార్యక్రమాలు చేపట్టాలనీ, ప్రజలకు, గ్రామాలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టకపోతే పంచాయితీలు ప్రజల విశ్వాసం కోల్పోతాయనీ అన్నారు. మూడు లేదా నాలుగు సంవత్సరాలు చేసే కార్యక్రమాలలో ఒకటే ఏడాదిలో పూర్తిచేసి, ఆదర్శప్రాయం కావాలన్నారు.

సమావేశానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి సమితుల అధ్యక్షులు పంచాయితీ అధ్యక్షులు హాజరయ్యారు.

జిల్లా పంచాయితీలాఖ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎం. పుష్పయ్యచౌదరి స్వాగతం చెబుతూ గాంధీజీకి ప్రియమైన గ్రామాభివృద్ధి, దీనజనోద్ధరణ కార్యక్రమాలను భారీ ఎత్తున చేపట్టాలని ఉద్బోధించినట్లు తెలిపారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పేదారి నాగేశ్వరరావు, రేపల్లె సమితి అధ్యక్షుడు శ్రీ డి. వి. బుచ్చిరావు, సర్వశ్రీ కె. రంగారావు, ఎం. నాగిరెడ్డి, ఎస్. వెంకయ్య, కె. ఉమామహేశ్వరరావు ప్రభృతులు హాజరయ్యారు.

విద్యుచ్ఛక్తి బోర్డు నూతన ఛార్జీలు

పనూళ్లు నిలుపుదలచేసూ సందిగామ మున్సిఫ్ 'స్టే' ఉత్తర్వు

విజయవాడ, డిసెంబరు 9: రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డువారు ఎక్కువ చేసిన కనీస ఛార్జీలను వసూలు చేయకుండా, విద్యుచ్ఛక్తి సరఫరా నిలుపుదల చేయకుండా జగ్గయ్యపేట పట్టణపు కొందరు సందిగాము మున్సిఫ్ కోర్టులో దావాలు చేసుకున్న దావాలో ఒక మున్సిఫు శ్రీ మల్లికార్జునరావు తాత్కాలిక ఇన్‌జంక్షన్ జారీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టేటు ఎలెక్ట్రిసిటీబోర్డు యూనిట్‌కు 3వ క్యాటగిరి కనెక్షన్‌కు 5 రూపాయల నుండి 25 రూపాయలకు పెంచారు.

ఈ పెంపుదల అన్యాయం, అక్రమమని వారు కోర్టులో దావా చేశారు. క్రియుతులు పిర్యయ్యదివ్వెల ఎం. రామిరెడ్డి గారలు పిటిషనర్లతరపున వాదనలు జరిపారు.

రు 66 లక్షల దొంగ బంగారం పట్టివేత

బొంబాయి, డిసెంబరు 9: ఇప్పటికి మహారాష్ట్ర పశ్చిమ, తూర్పు ప్రాంతాలలో రెండు కారులనుండి సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు 66 లక్షల రూపాయల విలువగల 38000 తులాల దొంగ బంగారాన్ని పట్టుకున్నారు.

ఇటీవలి నెలలో యింతభారీ మొత్తంలో బంగారాన్ని ఎప్పుడూ పట్టుకోలేదట.

పారిస్ చర్చలపై సైగాన్ వైఖరిమార్పు

పత్యర్థివర్గం లొంగుబాటును తాము కోరబోమని ఉపాధ్యక్షుడు కీ ప్రకటన

పారిస్, డిసెంబరు 9 :

ఇక్కడ జరుగబోతున్న విస్తృత సంతిదర్శనలలో ప్రత్యర్థి లొంగిపోవాలని తమ దేశం పట్టుబట్టబోదని దక్షిణ వియత్నాం ఉపాధ్యక్షుడు గుయెన్ కావోకీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఎలాంటి హక్కులను కూడా తాము కోరబోమని ఆయన అన్నారు.

తాము వ్యాపారాన్ని మాత్రం కోరుతున్నామని చెప్పారు.

పారిస్ చర్చలను ఆపివేయడం లేదా చైనా లేదా అమెరికా ఏర్పాటు చేసినవిగా పరిగణించరాదని ఆయన అన్నారు.

తాము జరుపుతున్న యుద్ధానికి స్వస్తి చెప్పాలని, తమదికాని సిద్ధాంతం కోసం ఒకరి నొకరు హతమార్చుకోవడానికి నిరాకరించాలని

గంటల పంచాంగం

శ్రీ విజయాబ్ద సం. మార్గశిర మాసం

1968 సం. డిసెంబరు 10 మంగళవారం

సూర్య: సూర్యు క. 4.2, అస్త: క. 1.45, వర్జ్యం: క. 1.32 నుండి 3.17 వరకు.

1968 సం. డిసెంబరు 11 బుధవారం

సూర్య: సూర్యు: క. 6.25, అస్త: క. 3.26, వర్జ్యం: క. 2.35 నుండి 4.18 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొవరించిన
నరనర యృథివియము తన మనంబునకగు ద
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ శ్రీలకనామ సం. మార్గశిర్ష బ. పంచమి
మంగళవారం

హర్యానా వ్యవహారం

—:o:—

కాంగ్రెసు వారిలో అదేమి [illegible] జబ్బో తెలియదు. తమ పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని తామే పడగొట్టి వేస్తూ ఉంటారు. ఇందుకు సిద్ధాంతాలు ముందులైనవి ఏమి కారణాలు [illegible] దోపడం, కాంగ్రెసుకు [illegible] డౌర్భాగ్యాన్ని వ్యక్తం [illegible]స్తూ ఉంటుంది. క్రిందటి జరిగిన ఎన్నికల అనంతరం రెండు [illegible] రాష్ట్రాలలో ఈ [illegible] జరిగింది.

[illegible]డు అటువంటిది తిరిగి హర్యానాలో ప్రారంభమైంది. హర్యానాలో ఇటీవలనే మధ్యంతర ఎన్నికలు జరిగాయి. కాంగ్రెసు విజయాన్ని సాధించింది. అది ఏమి విజయం. దాని పరిణామాలు ఇప్పుడు విపరీతంగా పరిణమిస్తున్నాయి.

హర్యానా రాజకీయాలలో శ్రీ భగవత్ దయాళ్ శర్మను "అక్కమనిషి" అంటారు. ఆయన కు ఉన్న బలం యొక్క వ్యాప్తి ఇంత బాగా తెలియదు. ఇప్పుడు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆయనను కాంగ్రెసు పార్టీ సభ్యత్వం నుంచి తాత్కాలికంగా తొలగించిన అనంతరమో, అంతకు ముందో 16 మంది శాసన సభ్యులు కాంగ్రెసు రాజీనామాలు ఇచ్చి ప్రతిపక్షంలో చేరారు. ఒక సంయుక్త విధాయక దళాన్ను గూడా పెట్టారు. అధ్యక్షుడు శ్రీ బి. డి. శర్మ నాయకుడున్నారు. ఈ రకమైన పరిణామాల అర్థం ఏమిటో చెప్పక్కరలేదు. కాని ఒక్క విషయం మాత్రం తేటతెల్లమవుతున్నది. పార్టీ మార్పిళ్ళ విషయం పేర జరిగిన జరుగుతున్న కృషి ఏదీ ఫలించలేదు. అందుకు ఈ హర్యానా ఉదంతం అత్యంతము ప్రథమ ఉదాహరణగా ఉండిపోతున్నది. ఇది ఆ రాష్ట్రం చరిత్రకు తగినట్లుగానే ఉంది.

ఈ వ్యవహారంలో తక్కిన విషయాలు ఎట్లా ఉన్నా కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు మాత్రం చాలా పశిదంగా వ్యవహరించింది. ఇద్దుట హామీపద్ధతి లేదు. శ్రీ శర్మను కాంగ్రెసు సభ్యత్వం నుంచి తాత్కాలికంగా తొలగించింది. శ్రీ శర్మ కాంగ్రెసులోంచి వెళ్ళి పరిణామంలో కలియడమూ ముందులైన విషయాలు ఇప్పుట ప్రధానం కాదు. వెంకుట్రామన్ అనేంలో [illegible] కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఈ నిర్ణయానికి రావడం ప్రశస్తంగా ఉంది.

కాంగ్రెసు చరిత్రలో ఇది తొలి సంఘటన. బంగారు [illegible] పరిశ్రమ [illegible] కాంగ్రెసు నాయకత్వంలో పాలిస్తూ వస్తున్న రాష్ట్రాలలో [illegible] అధికారం చేపట్టిన తరువాత ఈ రకమైన పరిణామం ఏర్పడుతున్నందుకు సంతోషించవలసి ఉంది. కాంగ్రెసులో కొందరు తాము వెంకటి కాంగ్రెసు అంది, లేకపోతే లేదు అన్న స్థితిలో వచ్చేస్తున్నారు. హర్యానా కాంగ్రెసు పరిణామాలు ఇటువంటి సరికి [illegible]లమైన ఉదాహరణలుగా ఉంటున్నాయి. శ్రీ బన్సీలాల్ ను శాసనసభా కాంగ్రెసు ఎక్కువ నాయకుడుగా ఎన్నుకున్నప్పుడు సంప్రదాయంలోగూడా ఈ రకమైన చిద్విలాసాలు చాలా జరిగాయి. రోజుల్లో శ్రీ శర్మను, శ్రీ నందా వెనుకగూడా వేసుకువచ్చారు. శ్రీ శర్మ కాంగ్రెసు, జీవితానికి పెద్ద సేవచేసి ఉండవచ్చు, కాని పార్టీ నిర్ణయాలను కాదని, పార్టీని వత్తిడికి గురిచేసి తన ప్రయోజనాన్ని సాధించుకుందామని మాడిటంమాత్రం విధంగాను ప్రశస్తంగా లేదు. అటువంటి వ్యక్తులను సహించటం అంటే, కాంగ్రెసుపార్టీ తన గొప్పతనాన్ని తానే తీసుకోవడం మాత్రమే అవుతుంది.

అందువల్లనే ఇప్పుడు శ్రీ భగవత్ దయాళ్ శర్మ వ్యవహారంలో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయం చరిత్రాత్మకమైంది అవుతున్నది. కాంగ్రెసు చరిత్రలో ఇటువంటి నిర్ణయాలు ఒకటి రెండు మాత్రమే పూర్వం జరిగినట్లుగా. ఖరే ఉదంతం ఇప్పట ఉదహరించవచ్చు. అందువల్ల కాంగ్రెసు బలహీనమైనట్లే లేదు. జాడ్యాన్ని కడిగివేసుకోక, ఒడిలో కట్టుకుని, దాచుకుంటుంటివల్ల బలం రాదు. ఈ విషయాన్ని ఇప్పుడు హర్యానా వ్యవహారంలో కాంగ్రెసు గ్రహించడం ముదావహం.

హర్యానా శాసనసభలో ఇప్పుడు కాంగ్రెసుపార్టి బలం తగ్గిపోయింది. ఆ శాసనసభలో మొత్తం సభ్యుల సంఖ్య 81 ఇప్పుడు ఈ రాజీనామాలు మొదలైన వారితో కాంగ్రెసుపార్టి బలం 32కు తగ్గింది అయితే [illegible] మంది ఇండిపెండెంట్లు అద్దుల కాంగ్రెసుతో చేతులుకలుపవచ్చు నన్న వార్తలు వచ్చాయి. అటువంటి ప్రబుద్ధులను కాంగ్రెసు లోబడకూడదు అధికారంలోంచి దిగి అవతలి వారిని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనియ్యటమే మంచి పద్ధతి ఎందుచేతనంటే, సంయుక్త విధాయక్ దళ్ దళాల దాడితేన్నులేని పద్ధతులను హర్యానాయేగాక దేశం కూడా ఇంకోసారి అర్థంచేసుకుంటుంది.

—:o:—

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 : సిండికులు ఆరెస్టులు చేయడమే కాకుండా, నేరస్థులు మారి, న్యాయాధీశుల నుండి సంతకాలు అధికారం కూడా కేంద్ర రిజర్వు పోలీసులు (సి. ఆర్. పి) యిస్తుందని ఉత్తరించిన ప్రభుత్వం ఏదీ కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టిలో లేదని జైశింగ్ కాశ్మీర్ హోంమంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న లోక్‌సభలో చెప్పారు.

బంగారం మదుపుపై రైతులకు ఋణాలు

వాణిజ్య బ్యాంకులకు దీటుగాయి నడిపిస్తు సూచన

బొంబాయి, డిసెంబరు 9 : రైతులకు—ముఖ్యంగా సన్నకారు రైతులకు—బంగారు నగలు పెట్టి వాణిజ్య బ్యాంకులు ఋణాలు ఇవ్వడం ఇటీవలి కాలంలో ప్రధాన వ్యవసాయ రంగానికి చెప్పుకుదగ్గ జరిగిన సంస్కరణగా పేర్కొనబడింది.

వాణిజ్య బ్యాంకులే వ్యవసాయ రంగానికి చేయగల సహాయాన్ని గురించి ఎరిశలించే యీ సమస్య బ్యాంకు బంగారం మదుపుపై ఋణాలు ఇవ్వాలని తమ నిర్ణయంలో కోరింది.

సర్వ నియంత్రణ [illegible] సంస్థ, 1962లో బంగారం, [illegible]రం ఎస్టుపుల రూపేణ్ణపై ఉన్న ఋణాల మొత్తం 200 కోట్లు అని అంచనా. వీటిలో వాణిజ్య బ్యాంకులు యిచ్చిన ఋణాలు దాదాపు రు 50 కోట్లు. ఈ బ్యాంకులు నుంచి ఎక్కువగా ఋణాలను దక్షిణాది రాష్ట్రాలలోనే తీసుకున్నారు. అప్పటి నుంచి యీ రకం ఋణాలు తగ్గించారు. అందుచేత వాణిజ్య బ్యాంకులు యీ రకం ఋణాలు ప్రస్తుతం 1962లో వాటికన్నా మూడిన సైగా తగ్గిపోయాయి. అయితే బంగారం ధర మూడూరు పెరిగి శాతం పెరిగింది కనుక ఋణాలు తగ్గిపోయాయి.

రైతులకు బంగారం తాకట్టుపై ఋణాలు ఇవ్వకపోతే, సన్నకారు రైతులు ఋణదాతల నుంచి అప్పులు తీసుకోవడం తప్ప గత్యంతరం లేదని యీ బృందం నివేదికలో పేర్కొన్నారు. ఇప్పటికే కూడా రైతులకిచ్చే ఋణాలలో 70 శాతం చేరుకు ప్రయివేటు వ్యక్తులే ఇస్తున్నారు.

రైతులకు బంగారం మదుపుపై ఋణాలు వాణిజ్య బ్యాంకులు తిరిగి ప్రారంభిస్తే రైతులకు మేలు కలుగ గలదని పేర్కొన్నారు.

ఇప్పుడు ఒరిగి. నిధులను రిజర్వుబ్యాంకు సిద్ధాలు చేసింది.

ప్రముఖ బ్యాంకర్లు, ఇతర నిపుణులు సోదరయ్యారు. ఈ సమస్య సూచన లోపల అంతరం నిన్న ముగిసింది.

వాణిజ్య బ్యాంకులు ప్రారంభంలో ప్రభుత్వాధీనం చేసి వ్యవహారం ప్రాంతాలు నిధుల మేర, వాటి నిర్వహణలోముఖ్యమైనవి ఆర్థిక సహాయం చేయాలని, యీ సంబంధంలో బ్యాంకుల నిధులు సహకార బ్యాంకులు, ఇతర సంస్థల కార్యకలాపాలలో జోక్యం కావలసి యీ సమస్య గూడాడింది.

రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్ శ్రీ టి. ఎస్. అదర్కార్ నిన్న యీ చర్చను ముగిస్తూ, ప్రధాన వాణిజ్య బ్యాంకులు పై విధంగా సహాయం చేయడంలో ముందుకు రాగలవనే తాను ఆశిస్తున్నామన్నారు. ఈ బ్యాంకులు ప్రతి రాష్ట్రంలోను కొన్ని ప్రాంతాలను తీసుకొని నిర్దిష్ట వ్యవసాయం కార్యక్రమాలకు సహాయం చేయడంవల్ల గ్రామీణ జీవితంలో యువ విప్లవం కాగలవన్నారు.

భారత దేశం వంటి వర్ధమాన దేశాలలో ప్రతి బ్యాంకు అభివృద్ధి బ్యాంకుగానే ఉండాలనీ, ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధిలో ఈ బ్యాంకులు తమ పాత్రను నిర్వహించాలనీ ఆయన అన్నారు. వాణిజ్య బ్యాంకింగ్ రంగంలో కొన్ని సంవత్సరం నుంచి యీ విధమైన ప్రధాన పరిణామం రాగలదనే ఆశిస్తున్నామన్నారు.

స్టేట్ బ్యాంకు, ప్రయివేట్ రంగంలోని సిండికేట్ బ్యాంకు కొన్ని ఎన్నిక ప్రాంతాలలో ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. స్టేట్ బ్యాంకు రాష్ట్రానికి రెండు, మూడు వంతున అంటే అలాంటి 80 ప్రాంతాలను ఎన్నిక చేసిందనీ, యీ ప్రాంతాలలో నిర్దిష్ట కార్యక్రమాలకు ఋణాలను ఇవ్వడం, డిపాజిట్లు, అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

ఈ విధంగా గ్రామీణ ప్రాంతాలలో పని చేయడానికి వాణిజ్య బ్యాంకులకు సిబ్బందికి సంబంధించి, సదరాల నిర్వహణకు నిర్వహించి ఇతర సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందనీ, అయితే యీ కార్యక్రమం ప్రారంభించడం వారి శక్తికి మించినది కాదనీ అన్నారు.

—:o:—

హోంశాఖను సంబూద్రిపాద్ వదులుకోవాలి

కేరళ కాంగ్రెసు వాదం

పోట్టాయం, డిసెంబర్ 9 : ప్రస్తుతం కేరళలో ఏర్పడిన అరాచక పరిస్థితికి శాంతి భద్రతల క్షీణతకు ప్రభుత్వంలోని ప్రధాన పక్షం అయిన మార్క్సిస్టు పార్టీదే బాధ్యత అనీ, నిన్న కేరళ తిరుగుబాటు కాంగ్రెసు పార్టీ ఆరోపించింది.

మార్క్సిస్టు ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ తన హోం పోర్టుఫోలియోను మార్క్సిస్టు పార్టీకి చెందని మరొక మంత్రికి అప్పగించాలని కూడా కేరళ తిరుగుబాటు కాంగ్రెసు పార్టీ కోరింది.

పూల్‌పల్లి, తెల్లిచేరి సంఘటనలు కేవలం రాజకీయప్రేరేపితమని, వాటిని ఆ విధంగానే పరిగణించి ఎదుర్కోవాలని ముఖ్యమంత్రి ప్రకటనలు చేయటం పట్ల, ప్రజలలోఆయన పితామాముడు కలిగిస్తున్నారు అని పార్టీ కార్యవర్గం ఒక తీర్మానంలో విమర్శించింది.

విద్యాసంబంధ చర్యలు జరిపినందుకు, జాతీయ వ్యతిరేక ప్రకటనలు చేసినందుకు బర్తరఫ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులందరినీ, 1957 జనవరి 1వ తేదీ నుంచి లెక్కగా ఉద్యోగాలలో తిరిగి చేర్చుకోవాలని లక్షద్వీప ప్రభుత్వం నిర్ణయించటం చాలా జాగ్రత్తాకరమైన విషయమనీ, కేవలం మార్క్సిస్టు పార్టీ ప్రయోజనాల దృష్ట్యా కాకుండా విశ్వాసం చేశారు కార్యవర్గం కులంగా తీర్మానంలో విమర్శించింది.

మీటింగులు, ప్రదర్శనలు, నేరస్థులు మారి, న్యాయాధీశుల నుండి సంతకాలు అధికారం కూడా కేంద్ర రిజర్వు పోలీసులు (సి. ఆర్. పి) యిస్తుందని ఉత్తరించిన ప్రభుత్వం ఏదీ కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టిలో లేదని జైశింగ్ కాశ్మీర్ హోంమంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న లోక్‌సభలో చెప్పారు.

సింహావలోకనం:

భారత్-బ్రిటన్ సంబంధాలు

1965లో భారత్ పాకిస్థాన్ సంఘర్షణ జరిగినప్పుడు భారతదేశం పనిజాబులో రెండవ రంగాన్ని ప్రారంభం చేయవలసిన అవసరం ఏర్పడింది. అప్పుడు బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ విల్సన్ ఒక్కమాట అన్నారు. అది మరి చిన్నదికాదు. అమాటను ఈ దేశం ఎప్పుడూ మరచిపోలేదు. ఆయనమాట ఏర్పడినప్పుడల్లా అమాటా గుర్తు వుంటుంది. అయితే ఇప్పుడు ఆ విల్సన్‌గారి విదేశాంగమంత్రి మన దేశం వచ్చారు. ఈయన ఇంతో మాట తెచ్చారు. ఆమాటకు భారత ప్రజలందరిలోని వివాదాలతో బ్రిటన్ ప్రమేయం పెట్టకోరు. ఆ వివాదాలు మిత్రపూర్వక సంతనాల ద్వారా పరిష్కరించబడాలని పేర్కొన్నారు. ఈ పద్ధతిని బ్రిటన్ అంగీకరిస్తున్నది—అన్నారు.

ఇటువంటి మాటను పూర్వంనుంచీ బ్రిటన్ అని వుంది. కాని ఇప్పుడు శ్రీ స్టీవార్ట్ ఉపన్యాసంలో గా మాత్రం అనిపించలేదు. పిత్రీ కొని సంతనాలలో ఈమాటను ఆయన చాలా ఒత్తిపలికారు. దీనినిబట్టి, ఒక్క విషయాన్ని బ్రిటన్ చాలాస్పష్టంగా గ్రహించిందని అనిపిస్తుంది. ఆ గ్రహించబడిన విషయం ఆ మాటలలో చెప్పబడకపోయినా, ఆ గ్రహింపు అప్పటవచ్చినట్టు చెప్పవలసివుంది. ఈ భావం ఉపఖండం వ్యవహారాలలో బ్రిటన్ జోక్యం పెట్టుకుంటూ వచ్చింది. ఆ ప్రమేయంనుంచి దాయకలేదు. పైగా ఆ దేశంయొక్క ప్రయోజనాలకే అది ప్రతిబంధకమైనదీయలేదు.

ఇప్పుడు బ్రిటన్ అనుసరిస్తున్నది అనుకుంటున్నట్టు, తాను తన్నుతున్న విధానాన్ని రద్దు చేస్తుంటే అనిపించుకున్నారు. అయితే కొనగూడా ఇటీవల ఇటీవల అదే పద్ధతిలో పనిచేసి, ఇప్పుడు బ్రిటన్‌కూడా అదే స్థితిలోకి వస్తూవుంది. భారతదేశానికి ఇది సంతృప్తిని కలిగించే విషయం కూడాను. అయితే మరం గూడా బ్రిటన్‌పట్ల ఇతర దేశాలపట్ల అనుసరిస్తున్న తమకు పద్ధతిని అనుసరిస్తుంటే దేనికి పరిణామం అవుతుంది. దురదృష్టవశాత్తు మనలో చాలా మంది అలా చేయడంలేదు. ఇందుకు పూర్తిగా సంబంధం కారణమవుతుంది, అదే విచిత్రం.

ఇప్పుడు బ్రిటన్ మాకాళ్ళ ప్రతిబంధంలోపుంది. ఉపఖండపరిధిలో నరోపాపాదిగ ఆశలద్దిపెట్టుకొని వ్యవహరిస్తూ వుంది. పర్యవసానం పరిస్థితులకు అనుగుణంగా ఇతర దేశాలతో తమ సంబంధాలు సరిదిద్దుకొనడానికి యత్నిస్తూనేవున్నారు. భారతదేశంలోగూడా ఈ విషయంలో తగిన విధంగానే వ్యవహరిస్తూ వస్తున్నదనడానికి, ఢిల్లీలో రెండు రోజులపాటు అధికారస్థాయిలో జరిగిన మంతనాలే సాక్ష్యం. ఇప్పుడు రాజకీయస్థాయిలోనేగాక, రాజకీయస్థాయిలోనేగాక, ఆ వాతావరణాన్ని ఏర్పరచడానికి ఇంకా కొంతకాలం పడుతుంది. ఆ కొంత కాలంపాటు బ్రిటన్‌పై మనం ఇప్పుడు అతి సమీపంగా చూడాలి. ఆ బ్రిటన్ మన ప్రయోజనాలలో అనుసరిస్తుంది. ఇప్పుడు ఆ విధంగా అనుకుంటున్నారు. ఈ విషయాన్ని శ్రీ స్టీవార్ట్ కంటే బాగా ఎవరు చెప్పారు. ఇటువంటి మాటలు పూర్వం కూడా చెప్పారు. అయితే ఆ మాటలు ఆచరణలో అనుసరించడం

భారత్-సోవియెట్ వాణిజ్య సంబంధాలు

వచ్చేవారంలో మాస్కోలో తుది చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: వారాల ఆర్థిక వ్యవస్థకు అదనంగా ఎలక్ట్రానిక్ పరికరాలను ఎగుమతి చేయడం ద్వారా ఆదాయం పెంచుకోవాలని సోవియెట్ యూనియన్ ఆంగీకరించింది.

ఈ విషయం నే న్యూఢిల్లీ విలేకరులకు వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ కె. వి. లాల్ వెల్లడించారు.

వచ్చేవారం 1969—70 వార్షిక వాణిజ్య పథకం ఖరారు చేయడానికి భారత్ వాణిజ్య ప్రతినిధివర్గం ఒకటి మాస్కో వెళ్లనున్నదని ఆయన చెప్పారు.

ఇటీవల భారత్‌కు అనుకూలంగా వున్న సోవియెట్—భారత్ వాణిజ్యం ఏ విధంగా తూలనాత్మకం చేయబడుతుంది అనే విషయానికి సంబంధించిన ప్రశ్నలకు శ్రీ లాల్ జవాబిచ్చారు.

భారత్‌నుంచి ఎక్కువగా సోవియెట్ యూనియన్‌కొనుగోలు చేసిన్దున్న జీవనోపాధ్యాలలో సమతూకం ఏర్పడగలదని ఆయన అన్నారు. ఈ విధంగా కొనుగోలు చేయటం, భారత్ కొత్త అవసరాలకు అనుగుణంగా రష్యా తన పారిశ్రామిక ఉత్పత్తులలో సర్దుబాట్లు చేసుకుంటేగాని సాధ్యంకాదన్నారు.

సోవియెట్ యూనియన్ ఇప్పుడు అభిప్రాయాన్ని అంగీకరించింది. సెప్టెంబరులో త్రైమాసిక వంపు ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ మాస్కో సందర్శించినప్పుడు, వారికి రష్యా ఈ విషయంలో తన అంగీకారమును తెలియజేసింది.

వచ్చేవారం మాస్కోలో జరిగే సంభాషణలలో, ఏయే రంగాలలో సోవియెట్ యూనియన్ తన ఎగుమతులను భారత్ అవసరాలకు అనుగుణంగా మార్చుకోవలసి వుంటుందో తేల్చుకోనటం జరుగుతుందని శ్రీ లాల్ చెప్పారు.

సోవియెట్ యూనియన్ ఏ ఏరియాలలో అందజేస్తే అంత సులభంగా పారిశ్రామిక వస్తువులను భారత్ కొనుగోలు చేయుటకు సిద్ధంగా వుందని ఆయన తెలియచేశారు. అయితే అవి భారత్ కోరిన తీరుగా వుండాలని అన్నారు. భారత్ అవసరాల జాబితాను కొద్దికాలం క్రితం సోవియెట్ యూనియన్‌కు అందజేయటం జరిగింది. ఆ జాబితాలో 95 శాతం మేరకు అవసరాలు నెరవేర్చగలమని సోవియెట్ యూనియన్ భారత్‌కు తెలియచేసింది.

పి. టి. ఐ. ఇలా తెల్పుతున్నది: 1969 భారత్—సోవియెట్ వాణిజ్య పథకాన్ని ఖరారు చేసేందుకు అధికార స్థాయిలో సంభాషణలు మాస్కోలో డిసెంబరు 12వ తేదీన జరుగుతాయి.

నెల్లూరు జిల్లాలో షెడ్యూల్డు కార్మిక చట్టాలకు సవరణలు

శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు, డిసెంబరు 9: నెల్లూరు జిల్లాలో వ్యవసాయ కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. వీరికి కనీస వేతనాలు చెల్లించడం లేదు. ఇప్పటికీ ప్రాంతంగా ప్రకటించిన గూడూరు, కావలి, నెల్లూరు డివిజనులను ఇంకా పరకు కనీస ప్రాంతాలుగా ప్రకటించకపోవడం శోచనీయం. నాన్ డెల్టా తాలూకాలలో 100 కి 90 గ్రామాలలో ఇంకా పరకు సైర్లు నేయడం లేదు. వేసిన కొద్దిపాటి సైర్లు కూడా ఎండిపోవుచున్నవి. వ్యవసాయ కూలీలు కూలి పని దొరకకపోవడం, పస్తులు వుంటూ, పలు సలు నెట్టుకొస్తున్నారు అని జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి పేర్కొంటున్నారు.

నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు కోట గ్రామానికి వచ్చిన సందర్భంలో యాళ్లపేటలో, మంచి వ్యవసాయ కూలీలం కలుసుకొని కరువు పనులు కల్పించవలసి అర్థించారు.

ఇప్పటికీ లుంగి వున్న కరువు పనులు చాలవని, చౌక డిపోలు విరివిగా నెలకొల్పాలని, పరిస్థితులు విషమించి వున్నాయని తక్షణం సహాయ కార్యక్రమాలు విస్తృతము చేయాలని కలెక్టరులు అర్థించడం జరిగింది.

రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్బులు, లయన్స్ క్లబ్బులు, రామ కృష్ణమిషన్ తదితర సేవా సంస్థలు రంగంలో ప్రవేశించి వ్యవసాయ కూలీలకు ఉచితముగా లోపల ధాన్యాలు సరఫరా చేయడము మిక్కిలి అవసరము. పశువులకు గ్రాసము కూడాలేదు. గత డెబ్బది సీంపత్సరాలలో ఇటువంటి కరువు పరిస్థితులు ఎప్పుడూ కలుగలేదు. దక్షిణ నెల్లూరు జిల్లా అంతటిని క్షామ ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నామన్నారు.

నెల్లూరు జిల్లాలో మంజూరై వున్న విద్యుచ్ఛక్తి పథకాలన్నింటిని వెంటనే అమలు జరపాలి. సోమశిల ప్రాజెక్టు నిర్మాణ మొక్కటే నెల్లూరు జిల్లాలో శాశ్వత క్షామ నివారణకు శరణ్యము. నెల్లూరు జిల్లాలో మంజూరై వున్న చిన్న తరహా నీటిపనులు కార్యక్రమాలన్నింటిని సత్వరమే ప్రారంభించాలి. పాతాళ గంగను బయటకు తీయుటకు రిగ్గులు సరఫరా చేస్తామని ప్రభుత్వము హామీనిచ్చి మోసం చేసింది. దాని వద్దనున్న రిగ్గులు ఇంతవరకు రైతులకు అందలేదు. వెంటనే రిగ్గులు సరఫరా చేయడము మిక్కిలి అవసరము.

ప్రభుత్వము వెంటనే విస్తృత ప్రాతిపదిక మీద సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అని శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు.

బందరులో డాక్టరు అంబేద్కర్ వర్ధంతి

బందరు, డిసెంబరు 9: ఎస్.సి.ఎస్.టి. వాయకులు శ్రీ ఎస్. శాస్త్రుల అధ్యక్షతన డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి ఉత్సవం రాంజీరావు సోషల్ వెల్ఫేరు ప్రభుత్వ కళాశాల వసతి గృహంలో జరిగింది. సర్వశ్రీ గోపాల నిరీక్షణరావు, లంకపల్లి, వెంకట్రాపయ్య, జి.ఆర్. దాసు ప్రసంగించారు. అనంతరం సైద్ధాంతిక ప్రదర్శనలు కళాశాల విద్యార్థులచే నైపుణ్యంగా నిర్వహించబడినాయి.

బందరులో అగ్నిప్రమాదం

బందరు, డిసెంబరు 9: మొన్న మధ్యాహ్నం ఇక్కడి పాతకుండల బజారులోని ఒక పాక, దాని నానుకుని ఉన్న ఇనుపకొలిమి, పాత గుడ్డల వ్యాపారం చేసేవారికి చెందిన రెండు పాకలు అగ్నికి ఆహుతి అయ్యాయి.

అగ్నిమాపకదళం వెంటనే వెళ్లి ప్రమాదం విస్తరించకుండా అరికట్టారు.

హెచ్.ఆర్.ఎస్ కమాండరు శ్రీ దేవరాజ్, సబ్—ఆఫ్ స్టేషన్ కమాండరు శ్రీ ప్రభాకరశర్మ నిజాం దిలో వచ్చి జనాన్ని అదుపుచేయటం జరిగింది.

తుంగభద్రపై వంతెన నిర్మాణం

ముఖ్యాలనుంచి కేంద్ర మంత్రిని కలుసుకున్నారు

న్యూఢిల్లీ, డిసెంబరు 9. ఆంధ్రప్రదేశ్ నుంచి 18 సభ్యులతో కూడిన ఒక బృందం ఇక్కడ కేంద్ర రవాణా, సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. వి. కె. ఆర్. వి. రావు గారిని కలుసుకున్నారు.

ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలోని రాపూరు వద్ద కృష్ణా, ఆంధ్రప్రదేశ్‌లను అనేక వందల కిలోమీటర్లు తగ్గించి నిర్మించడానికి తీసుకోవలసిన చర్యలు గురించి మంత్రి గారితో చర్చించారు. ఈ నిర్మాణానికయ్యే ఖర్చులో కేంద్రం కూడా భరించడానికి సిద్ధపడేటందుకు రెండు రాష్ట్రాలు కలసి దీని నిర్మాణానికి పూనిక వహించే విధంగా ఒప్పించారు.

దా: రావు ప్రదేశస్థులు కర్నూలుకు, ఆంధ్ర సంస్థానాలకు ప్రత్యేకంగా చేపడిన తుంగభద్రపైన, ఇప్పుడు అక్కడికి దగ్గరలో నిర్మించిన వంతెనను పరిశీలించారు.

ఈ వంతెనవల్ల ఆదోని, రాయచూర్ పట్టణాల మధ్యవున్నటువంటి అభివృద్ధి చెందడానికి, మంత్రాలయం మహిమాన్విత గల ఒడ్డుమీద రాఘవేంద్రస్వామి ఆలయంకూడా అందుబాటులోనికి వస్తుందని ఆయన తెల్పారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ కేంద్ర మంత్రి శ్రీ జె. వి. జనసింగరావు మాట్లాడుతూ మంత్రాలయం మహిమాన్విత వంతెన నిర్మించుకుంటేందుకు 50 ఏళ్ళుగా జరుపుతున్న కృషి ఇప్పుడు ఫలప్రదమవుతోందన్నారు.

సైనూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ కె. లక్ష్మన్ పథికులకు స్వాగతం చెప్పారు.

హోమియో అభివృద్ధికి చర్యలు

సలహా సంఘం సూచనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: ప్రస్తుతం గల హోమియోపతి వైద్య కళాశాలల స్థాయిని పెంపొందించవలసిన అవసరాన్ని ఒకే విధమైన బోధన పథకం ఏర్పరచడానికి ఎక్కువ సహాయం చేయవలసిన అవసరాలను హోమియోపతి సలహా సంఘంవారు పేర్కొన్నారు.

ఆరోగ్య శాఖలోని హోమియోపతి విభాగాన్ని విస్తృత పరచాలన్నారు. వివిధ కేంద్రాల నుంచి సేకరించిన అభిప్రాయం పొందిన మందులకోసం నిపుణులనుచేర్చాలి. కేంద్ర అవుషధభాగం ఉండాలన్నారు.

సాధ్యమైనంత త్వరలో హోమియోపతిలో కేంద్ర పరిశోధన సంస్థను నెలకొల్పాలన్నారు.

హోమియోపతి కళాశాల నిర్వహణలను చేబూనినందుకు ఆంధ్ర, యు. పి. ప్రభుత్వాల పద్యకు వర్షం వృత్తిపరచారు.

తెనాలి, విశాఖలకు కొత్త కార్యదర్శులు

న్యూఢిల్లీ, డిసెంబరు 9: తెనాలి పురపాలక సంఘం కార్యదర్శి శ్రీ విజ్ఞా అబ్బాయ్ బేగేను బదిలీ చేసి విశాఖపట్నం పురపాలక సంఘం కార్యదర్శిగా నియమించారు.

సెంట్రల్ సివిల్ సర్వీసు ప్రత్యేక తరగతి ఇండియన్ సివిల్ కార్యదర్శి శ్రీ ఎం.ఎ. జబ్బార్‌ను సెలవు నుంచి పిలిపించి తెనాలి పురపాలక సంఘం కార్యదర్శిగా నియమించారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00; మ. 1.50, రా. 7.00. ఆంగ్లంలో వార్తలు. ఉ 6.40 8.00 మ. 1.30, రా. 6.00 రా 9.00

బుధవారం, డిసెంబరు 11

హైదరాబాద్ ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.40 భక్తి రంజని 7.15: ఎస్. పద్మ 7.45 సంకీర్తనం 7.55 సూక్తి సుధావళి 8.30 వీణ.

మ:—11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 2.01 ఎస్‌డి సంటలు.

సా:—5.30 గాత్రం 5.55 స్థానిక ప్రకటనలు 6.15 వాద్యబృందం 6.30 జానపద గేయాలు 6.45 పెలుగు బాట 7.15 పంట సీమలు 7.45 "హిస్టరీ మాస్టరు" 9.15 చిత్రతరంగిణి 9.45 లలితసంగీతం 10.00 న్యూస్ 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 పాహిమాం 8.15 సుకన్య స్వయంవరం 8.45 చిత్రగానం 9.15 వయోలిన్ 9.45 వీణ, గోటు వాద్యం 10.00 గాత్రం 10.30 మధుర సంగీతం.

మ:—1.00 శ్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా:—5.30 సంగీతపాటము 5.45 సంస్కృతిపాటం 6.45 చిత్రగానం 8.00 నాటిక 8.30 పెళ్ళిళ్ళు 9.30 వయోలిన్ 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాటలు 7.15 హైదరాబాద్ వారి 8.30 హైదరాబాద్ వారి.

మ:—11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 2.01 ఎస్‌డి సంటలు.

సా:—5.30 గాత్రం 5.55 స్థానిక ప్రకటనలు 6.15 వాద్యబృందం 6.30 జానపద గేయాలు 6.45 పెలుగు బాట 7.15 పంట సీమలు 7.45 "హిస్టరీ మాస్టరు" 9.15 చిత్రతరంగిణి 9.45 లలితసంగీతం 10.00 న్యూస్ 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 పాహిమాం 8.15 సుకన్య స్వయంవరం 8.45 చిత్రగానం 9.15 వయోలిన్ 9.45 వీణ, గోటు వాద్యం 10.00 గాత్రం 10.30 మధుర సంగీతం.

మ:—1.00 శ్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా:—5.30 సంగీతపాటము 5.45 సంస్కృతిపాటం 6.45 చిత్రగానం 8.00 నాటిక 8.30 పెళ్ళిళ్ళు 9.30 వయోలిన్ 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా: 5.55 మండి రా: 10.40 వరకు

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుగంధ సంగీత 7.00 సారంగి.

రాజమండ్రిలో సాంస్కృతిక సంస్థ వార్షికోత్సవం

రాజమండ్రి, డిసెంబరు 9: "నాటక సంస్థలు ప్రతి నగరంలోను ఏర్పడి నాటకాల అవుస్థుత్యమును పెంపొందించేందుకు తోడ్పడాలి." అని "అప్సర" ఆడిటోరియం లో కల్చరల్ ఆర్టు సెంటర్ ఆధ్వర్యంలో నాటక, నాటిక పోటీలను ప్రారంభిస్తూ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎస్. ఎస్. మూర్తి అన్నారు.

శ్రీ మిరియాల వెంకట్రాపు స్వాగతవచనాలతోను, శ్రీ కొప్పూరి నాగిరెడ్డి ప్రార్థనతోను సభ ప్రారంభమైనది.

సభకు కల్చరల్ ఆర్టు సెంటర్ అధ్యక్షులు శ్రీ జాలూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ ఈ పోటీలు నిర్వహించుటకు జరిగిన కృషిని వివరించారు.

శ్రీ రాజ్యలక్ష్మి కళాశాల కార్యదర్శిని శ్రీమతి లక్ష్మీపర్వి ఏకాంకంలో మాటాడుతూ నాటకం ఆకర్షించినట్లు, మన జీవితంలో మనకాలపి ఆకర్షించదులని అన్నారు.

పట్టణ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ పాలం వీరభద్రరావు కల్చరల్ సెంటర్ చిత్ర మనోనిష్కరణ జరిపారు.

శ్రీ దేవత రామమోహనరావు, శ్రీ మధునా పంతుల సత్యనారాయణ ప్రభృతులు ఉపన్యసించారు.

శ్రీ కందుకూరి, శ్రీరామూర్తి, సందర్శన సమర్పణ చేశారు.

40 వేల ఎకరాలలో అరటితోటల పెంపకం

—పండ్ల అభివృద్ధి సంస్థ పథకం

మద్రాసు, డిసెంబరు 9: అరటి పండ్ల ఎగుమతి ద్వారా సంవత్సరానికి సుమారు రు. 40 కోట్లు విదేశ మారకద్రవ్యం అర్జించగల విధంగా నాల్గవ ప్రణాళిక కాలంలో అరటితోటలు పెంచే బృహత్ పథకం ఒకటి అమలు జరుగనున్నది.

ఈ పథకాన్ని అరటి తదితర ఫలాల అభివృద్ధి సంస్థ నిర్వహిస్తుంది.

9 రేవులకు చేరువగోగల 40 వేల ఎకరాల భూమిలో ముమ్మరంగా అరటిసాగు జరపాలని ఈ పథకం ద్వారా ఉద్దేశించారు.

ఆగిన ఎరువులు, సంయోగ నాశకం ద్వారాను, రక్షణ చర్యల ద్వారాను అదనంగా 10 లక్షల టన్నుల అరటిపండ్లు పండించవచ్చునని, ఇందులో తొలిదశలో 6 లక్షల టన్నుల పండ్లను ఎగుమతి చేయవచ్చునని ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. కృష్ణమూర్తి తెలిపారు చేశారు.

ఈ పథకానికి లోబడే మిగిలిన ఇక్కడ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కైతులకు ఋణదాతృత్వానికి అంగీకరించినదనీ, కైతులు అరటి పండ్ల అభివృద్ధి సంస్థతో రిజిస్టరు చేయించుకుని తాము ఉత్పత్తిచేసే మొత్తం పండ్లను సంస్థకు విక్రయించుటకుగల స్టేట్ బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకోవాలనీ, బ్యాంకు ఎకరానికి రు. 1500 వరకు లక్షలు ఇస్తుందనీ డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. అరటి సాగు వ్యయంలో ఇది 80 నుంచి 85 శాతంవరకు వుంటుంది. ఋణం పొందటానికి సాగుచేసే భూమిని పరిమితి విధించబడలేదు అని ఆయన తెలియచేశారు.

ఈ పథకం క్రింద విజేతీయులకు ఇష్టమయిన ఆకుపచ్చని పొట్టి కెవెండిష్ రకం పండ్లను పండించడం జరుగుతుందని డాక్టర్ కృష్ణమూర్తి వివరించారు. తొలిదశ ఎగుమతిలో జపాను, రష్యా మార్కెట్లకు ముందు భారత్ ఎగుమతి చేయగలదని ఆయన అన్నారు. అరటిపండ్ల ఎగుమతిని దీర్ఘకాలికమైన ఒప్పందం కుదుర్చుకోవాలనికనంవత్సరం పొడుగూతా పండ్లను సప్లయి చేయగలమని నిశ్చయంగా చెప్పలేక పోవటమే అటంకంగా వున్నదని ఆయన అన్నారు.

ఈ ఆటంకం అన్ని తోటలలోను మొక్కకు మొక్కకు మధ్య బాగా ఎడం వుంచి నాటటంవలన అధిగమించటం జరుగుతుంది.

జపానుకు అరటి పండ్లు ముఖ్యంగా, ఈ క్వడోర్, తైవాన్‌లనుంచి సప్లయి అవుతున్నవనీ, కాని ఈక్వడోర్‌కంటె జపాన్‌కు భారత్ దగ్గర అవటంవలన జపాన్‌కు దాదాపు 3 లక్షల టన్నుల పండ్లు ఎగుమతి చేయటానికి వీలు కాగలదనీ చెప్పారు. కొన్ని ఏండ్ల క్రిందట జపాను బృందం భారత్‌లో పర్యటించి ఇక్కడ పండ్లకు కీటక బాధ (మెడిటరేనియన్ ఫ్రూట్ ఫ్లై) వున్నదనే అనుమానం నిరాధారమనీ, అటువంటి కీటకాలు కనుపడలేదనీ తెలుసుకొన్నారని ఆయన చెప్పారు.

రష్యాకు ఎన్ని పండ్లనయినా, ఎగుమతి చేసే కీలున్నదనీ ఉత్పత్తి పెంపుదల చేసుకోవాలని డాక్టర్ కృష్ణమూర్తి అన్నారు.

అరటిపండ్లతో అంతర్జాతీయ వ్యాపారం 70 ఏండ్ల జట్టీ జరుగుతున్నా, గతాబ్దాలుగా ఈ పండ్లను పెంచుతున్న భారత దేశం అంతర్జాతీయ మార్కెటులోకి బస్తు దిగినంత మేరకు ప్రవేశించలేదని అనిపిస్తుందని అన్నారు.

బ్రాజిల్ అన్ని దేశాలకంటే అధికంగా సంవత్సరానికి 5.5 మిలియను టన్నులు ఉత్పత్తి చేస్తుంది. ఆ తరువాత అధికంగా పండించేది భారతదేశమే. సుమారు 2.5 మిలియను టన్నుల అరటి పండ్లు, ఇప్పుడు పండుతున్నవి. అయితే ఇందులో 0.4 శాతం మాత్రమే ఎగుమతి అవుతుంది. బ్రాజిల్ 40 శాతం పండ్లను ఎగుమతి చేస్తున్నది.

ఇప్పుడిది సూటిగా పథకంతో, అంతర్జాతీయ వినిణలో దేశం హెచ్చుగా ప్రవేశించటమే కాక, దేశంలోని మార్కెటులో ధరల స్థిరీకరణకు దోహదం అవగలదని 4 లక్షల టన్నుల పండ్లను సప్లయి చేయటానికి ఏర్పాటు ఉద్యాన, పరిశోధనాగారాలకు, ఉత్పత్తిదారులకు కూడా మంచి ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు.

1000 ఎకరాల అరటి తోటలు పెంపకం పథకం దాదాపు రు. 1 కోటి విదేశ మారక ద్రవ్యం వస్తుందనీ, అదే చెరకుఅయితే రు. 25.2 లక్షలు, కాఫీ అయితే రు. 19.7 లక్షలు, జీడిపాయల ఎగుమతికిగాను జీడి తోటలయితే రు. 12 లక్షలు మాత్రమే విదేశీ మారక ద్రవ్యం వస్తుందనీ ఆయన అన్నారు.

ఎగుమతులకు రవాణా ఛార్జీలు (ఫ్రెయిట్) తగ్గించుకొనుటకు భారతదేశం సొంతంగా "బనానాబోట్లు" (అరటిపండ్లు సాదవకుండా అంతరుకుతగిన ఉష్ణోగ్రతలో నిల్వచేయుటకు వీలయిన పడవలు) సంపాదించుకోవలసి వుంటుందనీ, ఆ పడవలు ఇప్పుడు చార్టర్ చేయబడుతున్నవనీ ఆయన అన్నారు.

రమణనాథులు "పెద్దలేపు బరటి అభివృద్ధి అవుతున్న తిరుత్తుకైకూండి (బ్యూటీ కోటన్) పరిసరాలలో ఈ పథకం క్రింద 5 వేల ఎకరాలను అరటి సాగుక్రింద తేవటం జరుగుతుంది.

ఇవి కాక వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ ఆర్థిక సహాయంతో అరటిసాగును సుమారు 5 వేల ఎకరాలను అభివృద్ధి చేయుటకు, ఒక ప్రాజెక్టు అమలు జరుగుతున్నది.

నైనూరులో దక్షిణ కేనరా జిల్లాలో 5 వేల ఎకరాలలో అరటిసాగుకు ఈ సంస్థ ఒక ప్రయివేటు బ్యాంకుతో కలసి కృషి చేస్తున్నది.

విశాఖ ఫిలింఫాన్స్ సంఘం

విశాఖపట్నం, డిసెంబర్ 9 — 38 శాఖలలో ఉత్తమ కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్‌ను అభినందిస్తూ, ఈ 38 శాఖలలోను ఉత్తమ కృషి చేసిన శాఖకు ప్రతి ఏడాది తాను ఒక అవార్డును బహూకరించ గలనని ప్రసిద్ధ సినీ నటీమణి శ్రీమతి జమున విశాఖపట్నం ఫిలింఫాన్స్ అసోసియేషన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ప్రకటించారు.

హోటల్ "అస్సూర్"లో జరిగిన ఆనందకర విశాఖపట్నం మునిసిపల్ వైస్—చైర్మన్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు అయిన శ్రీ జె. ఆల్వార్‌దాస్ అధ్యక్షత వహించారు.

తొలుత ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు సభను ప్రారంభిస్తూ, రెండు దశాబ్దాలుగా రాష్ట్ర అసోసియేషన్ చేస్తున్న కృషిని వివరించారు.

విశాఖపట్టణం ఫిలింఫాన్స్ అసోసియేషన్‌కు ఈ క్రింది సభ్యులతో కార్యవర్గం ఎన్నికైనట్టు శ్రీ కుటుంబరావు ప్రకటించారు.

అధ్యక్షులు శ్రీ అచ్యుత రామరాజు (ఎం. ఎల్. సి), ఉపాధ్యక్షులు శ్రీ జె. ఆల్వార్ దాస్ (మునిసిపల్ వైస్—చైర్మన్), ప్రధాన కార్యదర్శి — శ్రీ టి. వి. ఎస్. రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మూలిపెద్ది అన్నారావునాయుడు, మరికొందరు కార్యవర్గ సభ్యుల పేర్లను కూడా ప్రకటించారు.

అసోసియేషనికు శ్రీమతి జమున ప్రారంభోత్సవం చేస్తూ, చిత్రాలలో అసభ్య నృత్య సన్నివేశాలు నిరోధించడంలో ఫిలిం ఫాన్స్ అసోసియేషన్లు, సమూహ సాంఘిక సంఘాలు, పెద్దలు ఎలాంటి చిత్రాలను ఆదరిస్తే నిర్మాతలు అలాంటి చిత్రాలే నిర్మిస్తారని చెప్పారు.

శ్రీ ఆర్. డి. సి. ప్రసాద్ వందన సమర్పణ చేశారు. తొలుత అల్లాపూర సందు జరిగింది. సభకు శ్రీ జాలూరి రమణారావు కూడా హాజరైనారు.

మద్రాసు, డిసెంబర్ 9— కేరళనుంచి కమ్యూనిస్టు ఉగ్రవాదులు మద్రాసు రాష్ట్రంలోకి రాకుండా నివారించడానికిగాను మద్రాసు ప్రభుత్వం మద్రాసు—కేరళ సరిహద్దుల వెంట పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేసింది.

నేపాల్‌లో భారత వ్యతిరేక ప్రదర్శన

నేపాల్ ప్రభుత్వానికి భారత్ విజ్ఞప్తి

ఖాట్మండూ, డిసెంబరు 9: ఖాట్మండులో ఇటీవల జరిగిన భారత వ్యతిరేక ప్రదర్శనలు ఉభయ దేశాల మధ్యగల అత్యంత సౌహార్దపూర్వక సంబంధాలను దెబ్బతీస్తాయని, ఈ విషయంలో చర్య తైసుకోవాలని భారత్, నేపాల్ ప్రభుత్వానికి తెలియజేసింది.

శ్రీమతి ఇందిరాగాంధి ఛాయాచిత్రాలను లగేజిబెట్టెలకు ఎక్కించిన వార్తలపట్ల భారత్ విచారం ప్రకటించింది. అయితే ఈ వార్తలను నేపాల్ అధికారులు తిరస్కరించారు.

అసంతుష్టీకరమైన ఈ సంఘటనలను గురించి చర్చించడానికి భారత రాయబారి శ్రీ రాజబహదూర్ నేడు నేపాల్ ప్రధాని శ్రీ సూర్యబహదూర్ థాపాను కలుసుకొంటున్నారు. (యు.ఎన్.ఐ.)

బందరు-హైద్రాబాద్ టెలిఫోన్ వసతి

డైరెక్టు ట్రంకులైనుఏర్పాటు

బందరు, డిసెంబరు 9: బందరు—హైదరాబాదుల నడ్డ సరాసరి (ట్రంక్) డైరెక్టు లైను స్థాపన ఈ వారం ఏర్పాటు జరిగింది. దీనివల్ల ఇకనుండి (ట్రంక్‌కాల్స్) నిమిషంలోపల పొంది సంభాషించే అవకాశం ఉంటుందని, ఇంజనీరింగ్ సూపరింటెండెంటు శ్రీ రాజగోపాల్ తెలియజేశారు. (వ్యవ.)

బ్యాంకు ఉద్యోగుల సంఘాలు

మెజారిటీ పద్ధతిని గుర్తించు

జాతీయ కార్మిక విషయాల సంఘం పరిశీలక బృందం సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 9: బ్యాంకింగ్ పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను ఇతర పద్ధతులలో పరిష్కరించడానికి అఖిలభారత యూనియన్‌లు సంబంధించిన సంస్థలతో సంప్రదింపులు జరపడానికి ప్రోత్సహించడానికి నిశ్చయించాలని జాతీయ కార్మిక పరిశీలక సంఘం ఏర్పాటుచేసిన బృందం సిఫారసు చేసింది.

ఈ బృందానికి రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్ శ్రీ బి. ఎస్. ఆదర్కర్ అధ్యక్షులు.

సమిష్టి కోర్కెల పట్ల విశ్వాసం అభివృద్ధి చెందుతున్నదనీ, ఈ విధంగా సమిష్టిగా కోర్కె యూనిట్‌లో ఒకే ఒక యూనియన్‌తో మాత్రమే సంప్రదింపులు జరగాలనీ, అయితే యీ యూనియన్ మెజారిటీ యూనియన్ అయి ఉండాలనీ, ఈ సంప్రదింపులలో కుదిరే ఏ ఒప్పందాన్ని అయినా అమలు చేయగలిగేదిగా ఉండాలనీ యీ సంఘం సూచించింది.

ఒకే విషయంపై వివిధ యూనియన్‌లతో సంప్రదింపులు జరపడంవల్ల, ఒకే విషయాన్ని గురించి చేసే ప్రయత్నాలు పెరగడం తప్పఫలితం ఉండదనీ, పైగా సాధారణంగా ఒప్పందానికి రావడం కూడా కష్టమేనని యీ పరిశీలక బృందంఅభిప్రాయపడింది. ఒక యూనియన్‌ను మించి గుర్తిస్తే, సంప్రదింపులు క్రమబద్ధంగా జరుపడం కష్టం కాగలదని పేర్కొన్నారు.

స్టేట్ బ్యాంకులో ఒకే యూనియన్‌ను గుర్తించడంవల్ల క్రమశిక్షణ నిబంధనావళిని రూపొందించడం జరిగిందని, కాని ఇతర వాణిజ్య బ్యాంకులలో గుర్తింపు పై ఒప్పందం లేకపోవడంవల్ల నిబంధనావళిని రూపొందించడానికి అవరోధంగా ఉన్నదనీ యీ బృందం తెలియజేసింది. ఉద్యోగుల తరఫున బేరమాడే ఏజెంటుగా ఒకే ఒక యూనియన్‌ను గుర్తిస్తే యీ నిబంధనావళి రూపొందించే అవకాశం ఏర్పడడమేకాక, దానిలోపలులకు ఈ యూనియన్ బాధ్యత కూడా వహించగలదని పేర్కొన్నారు.

కొన్ని పరిశ్రమలలో కన్నా బ్యాంకింగ్ పరిశ్రమలో పారిశ్రామిక సంబంధాలు తక్కువ లసంఖ్యాకరంగా వున్నప్పటికీ, వీటిని సరుగున చేయడానికి కృషి ఏమీ అక్కరలేదని చెప్పరాదన్నారు. ఈ సంబంధాలు మెరుగు పరచడానికి రెండు యూనియన్‌ల మధ్య పోటీ అవరోధాన్ని తక్కువగా అంచనా వేయరాదన్నారు.

బ్యాంకింగ్ పరిశ్రమలో ప్రస్తుతం సమిష్టిగా బేరమాడే మూడు యూనిట్లలోను—రిజర్వుబ్యాంకు, స్టేట్‌బ్యాంకు, ఇతర వాణిజ్య బ్యాంకుల యూనియన్‌లలో— ఒకే యూనియన్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. స్టేట్ బ్యాంకును మినహాయించి బ్యాంకులను విడగొడితే, పైన పేర్కొన్న మెజారిటీ యూనియన్‌కు వివిధ ప్రాంతాలలోని బ్యాంకులలోను స్పష్టమైన మెజారిటీ ఉంది.

యజమానులు, మెజారిటీ యూనియన్ అభిప్రాయాలను సమన్వయం పరచడానికి కష్టంగా ఉన్నందున, మెజారిటీ, మైనారిటీ యూనియన్‌ల అభిప్రాయాన్ని సమన్వయం పరచడంద్వారా మరింత క్లిష్ట స్థితిని కలుగచేయరాదని పేర్కొన్నారు. (ప్రధానమన్యువై)

మెజారిటీ యూనియన్‌లో ఒకమాట ఒప్పందానికివస్తే, మైనారిటీ యూనియన్‌లు దానిని అంగీకరించాలని, సంప్రదింపులలో తాముపాల్గొనాలని మైనారిటీ యూనియన్‌లు కరతును పెట్టరాదని పేర్కొన్నారు.

గుర్తించబడిన సంఘానికి వేతనాలు, అలవెన్సులు మొదలైన సర్వీసు పరిస్థితులను గురించి క్రమశిక్షణ నిబంధనావళిలో పేర్కొన్న విషయాలను గురించి బేరమాడే హక్కు ఉంటుంది.

సమిష్టిగా బేరమాడే యూనియన్‌లో ఏదయినా ఒక అంగీకారానికి వచ్చినప్పుడు ఆ ఒప్పందాన్ని మైనారిటీయూనియన్ భగ్నం చేసే వీలు లేదు. అందరి తరఫున బేరమాడే హక్కు ఇండే యూనియన్‌నే మెజారిటీ లేక స్వయంగా యూనియన్ అని అన్నారు.

బ్రిస్బేన్ క్రికెట్:

వెస్టిండీస్‌కు బౌలర్ల సమస్య

గ్రిఫిత్, సోబర్స్‌లు గాయపడిన ఫలితం

బ్రిస్బేన్, డిసెంబర్ 9: ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి టెస్ట్ పోటీలో ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ తరపున పేస్ బవుర్లుగా ఎనిమిదిమంది వుంటారా అన్నది అనూహ్యంగా తయారైనది.

వెస్టిండీస్ జట్టులో పేస్‌బవుర్లుగా గుర్తించబడిన యిద్దరూ చార్లీ గ్రిఫిత్, గార్ఫీల్డ్ సోబర్స్— కూడా గాయపడివుండడం మూలంగా ఆ జట్టుకు యిప్పుడు పెద్ద సమస్య ఎదురైంది.

ఎడమచేతితో బవుల్ చేసే సోబర్స్‌కు కుడి భుజానికి దెబ్బతగిలింది. ఆ కారణంగానే ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో అతడు బవులింగ్ చేయలేక పోయాడు.

అయితే నేడు విరామం అయినందువల్ల రేపు బవుల్ చేయగల స్థితిలో వుండవచ్చునని అతడు చెప్పాడు.

గ్రిఫిత్‌కు మొన్న శనివారంనాడు బంతిని అవుతుండగా దెబ్బ తగిలింది. ఇది చాలా ఆందోళన కల్గిస్తోందని వెస్టిండీస్ జట్టు మేనేజర్ బర్కిత్‌గిస్కిన్ చెప్పాడు.

సోబర్స్, గ్రిఫిత్‌లు రేపు కూడా బవుల్ చేయడానికి వీలు కాని పక్షంలో ఎవరు బవుల్ చేయగలరో చెప్పవలసిందని కోరగా ఈ దశలో ఎలాంటి ఉద్దేశమూ లేదని సోబర్స్ అన్నాడు.

మూడవరోజుగా నిన్న ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్‌కు రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు మిగలగా, ఆస్ట్రేలియాపై 310 పరుగుల ఆధిక్యతతో వున్నారు.

నిన్న జరిగిన ఆటలో వెస్టిండీస్ స్పిన్ బవుర్లు లాన్స్‌గిబ్స్, డేవిడ్‌హాల్‌ఫర్డ్‌లు 45 నిముషాలలో ఆస్ట్రేలియాకు అయిదు వికెట్లను ఖర్చుపరిచారు.

వర్క్ 88 పరుగులకు అయిదు వికెట్లను, హార్వే 88 పరుగులకు 2 వికెట్లను చూపగా ఆస్ట్రేలియాను మొదటి ఇన్నింగ్స్‌లో 284 పరుగులకే అవుటు చేశారు.

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్‌లో క్లాయిడ్ 129 పరుగులు తీశాడు.

కేరళపై మద్రాసు గెలుపు

కాలికట్, డిసెంబర్ 9: ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో మద్రాసు జట్టు నిన్న కేరళను ఇన్నింగ్స్ 93 పరుగులతో వోడించింది. కేరళ రెండవ ఇన్నింగ్స్‌లో 117 పరుగులకే అవుట్‌అయింది. కాంతవరకు ఆడిన రెండు మ్యాచ్‌లలో మద్రాసుకు 18 పాయింట్లు లభించాయి. ఇంకా మైసూరు, హైదరాబాద్‌లతో ఆడవలసివున్నది.

షాంపీ వెయిట్ ఛాంపియన్‌గా తిరిగి వి. ఎస్. ఆర్. భ్యానం

పర్సావురం, డిసెంబర్ 9: ఇక్కడ జరిగిన 23 వ వెయిట్ ఛాంపియన్‌షిప్ పోటీలో బాక్సింగ్‌కు చెందిన శ్రీ వి. ఎస్. ఆర్. భ్యానం మిడిల్‌వెయిట్ ఛాంపియన్‌గా తిరిగి 14 వ సారి ఎన్నికయ్యారు. శ్రీ డి. రామారావు లైట్‌వెయిట్ స్థానంలో వచ్చారు. (శ్రీ భ్యానం 803 పాయింటులు, శ్రీ రామారావు 742 పాయింటులు ఎత్తారు. శ్రీ ఎస్. రాదాదాసు మిడిల్ వెయిట్ ఛాంపియన్‌గా ఎన్నికయినారు. మహ్మద్దీన్ ఫెదర్ వెయిట్ ఛాంపియన్‌గా ఎన్నికయినారు.

ప్రైడ్‌లో శ్రీ భ్యానం యిప్పుడు తన పాత రికార్డును అధిగమించి కొత్త రికార్డును స్థాపించారు. గతంలో ఆయన 280 పాయింటులు ఎత్తారు. ఇప్పుడు 292 పాయింటులు ఎత్తారు.

స్ట్రీల టెన్నిస్ ఫైనల్స్‌లో బెంగుళూరు జట్టు

విశాఖపట్నం, డిసెంబర్ 9: ఇక్కడ జరుగుతున్న అంతర్ విశ్వవిద్యాలయ స్ట్రీల టెన్నిస్ పోటీలో బెంగుళూరు జట్టు నిన్న మద్రాసు జట్టును వోడించి ఫైనల్స్‌కు చేరుకొన్నది.

బెంగుళూరుకు చెందిన చంద్రికాకృష్ణస్వామి, మద్రాసుకు చెందిన వి. లక్ష్మి 6—4, 6—4 స్కోరులోను, వాణిమూర్తి, జయా బాలసుబ్రహ్మణ్యంను 7—5, 7—5 స్కోరులోను వోడించారు.

గత సంవత్సరం ఛాంపియన్‌లు అయిన బెంగుళూరు జట్టు, నేడు సెమీఫైనల్స్‌లో పంజాబ్ జట్టుతో ఆడుతుంది. (స్వ. వి.)

తిరుపతి టెన్నిస్ పోటీల ఫలితాలు

తిరుపతి, డిసెంబర్ 9: ఇక్కడ జరుగుతున్న దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ పురుషుల టెన్నిస్ పోటీలలో నిన్న మద్రాసు సాంకేతిక శిక్షణ సంస్థ కేరళను 3—1 మ్యాచ్‌లతో వోడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకొన్నది. శ్రీ వెంకటేశ్వరా జట్టు ఇండోరును 3—2 స్కోరుతో వోడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నది. పూనా జట్టు బెంగుళూరును 3—0 స్కోరుతో వోడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకొన్నది.

సింగిల్స్‌లో మద్రాసు సాంకేతిక సంస్థకు చెందిన ఆర్. కె. మీనన్ కేరళకు చెందిన టి. మీనన్‌ను 6—4, 6—3 స్కోరుతోను, రామప్పు (మద్రాసు) కేరళకు చెందిన సతీష్‌ను 6—1, 6—3 స్కోరుతోను, డబుల్స్‌లో మద్రాసు జట్టు కేరళను 6—4, 8—6 స్కోరుతోను వోడించారు. రివర్స్ సింగిల్స్‌లో కేరళ 6—3, 6—2 లో గెలిచింది.

వెంకటేశ్వరా జట్టులోని రిచర్డ్ సాల్మన్, బాలసుబ్రహ్మణ్యంలు మొదటి సింగిల్స్‌లో

హర్యానాలో సంయుక్త దళ్ ఏర్పాటు

(1 వ పేజీ తరువాయి)

ప్పుడు వారావిధంగా ఎలా చేస్తారు?'' అని ఆయన ప్రశ్నించారు.

రావ్ బీరేంద్రసింగ్‌తోను, ఇతర ప్రతిపక్షాల నాయకులతోను సుదీర్ఘమైన చర్చల అనంతరం శ్రీ శర్మ తమ వర్గం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నుంచి రాజీనామా ఇచ్చినట్లు ప్రకటించారు. వారు గవర్నర్‌ను కలిసికొన్న తర్వాత మంత్రివర్గం ఏర్పాటుసంగతిని గురించి వారిలో సంప్రదింపులు జరగాల సున్నారు. హర్యానా (శేయస్సు) కోసం తామంతా కలిసి కృషి చేయుగలమన్నారు.

బీరేంద్రసింగ్ ప్రకటన

కాంగ్రెస్ విరుగుబాటు దారులు యునైటెడ్ ఫ్రంట్‌లో చేరినందుకు ప్రతిపక్ష నాయకుడు రావు బీరేంద్రసింగ్ హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఆయన పత్రికా వారితో మాట్లాడుతూ కాంగ్రెస్ వారి మొఘల్ రాజ్యం పాతబడిపోయిందన్నారు.

శ్రీ శర్మ నాయకత్వంలోని ఫ్రంట్ సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదన్నారు.

''మాకు యింది వరకే కనీస కార్యక్రమం వుంది. దీనిని కాదనిస్తే మెరుగు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతి అమలు చేయడం జరుగుతుంది. కాంగ్రెసేతర సిద్ధాంత ప్రభుత్వాలకు స్థానంలేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించింది. కాని చిట్టి చివరికి ప్రజాభీష్టానికే స్థానం ఉండాలి కాబట్టి యీ ప్రయత్నాలు విఫలం కాక తప్పదు'' అనిఆయన అన్నారు.

దల్‌లోని పార్టీలన్నీ మంత్రి వర్గంలో చేరతాయా అని ప్రశ్నించగా, యీ విషయాల నన్నింటినీ తమ నాయకుడు శ్రీ శర్మ పరిశీలిస్తారని, పటిష్ఠమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆయనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని శ్రీ సింగ్ చెప్పారు.

దల్ ప్రతినిధి ఒకరు యీ క్రింది శాసన సభ్యులు కాంగ్రెస్ నుంచి విడిపోయినట్లు చెప్పారు.

శ్రీయుతులు రామ్‌పురిగార్, రన్‌సింగ్, రావు మహబీర్‌సింగ్, జైసింగ్ రాఠీ, హోం ప్రకాష్‌గార్గ్, జగ్‌దీష్ చందర్, సురుసింగ్, మహాత్‌సింగ్ సాగర్, కర్నైల్‌సింగ్, జస్వంత్ సింగ్, వేదప్రకాష్, భగీరథ్, గన్‌సిల్‌రాయ్ కమల్‌దేవ్, రామ్‌ప్రకాష్, రూప్‌లాల్‌మహాతా, దయాకిషన్.

శ్రీ శర్మ శాసన సభకు ఎన్నిక కావడానికి వీలుగా ఆయన లెజిస్లేటివ్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని బంధ్ నియోజక వర్గ సభ్యులు శ్రీ దయా కిషన్ పత్రికలకు తెలియజేశారు.

చెరకు ధరపై త్వరలో నిర్ణయం

ప్రధాని ఇందిరా గాంధీ ప్రకటన: ఉత్తర ప్రదేశ్‌లో రెండు రోజుల పర్యటన పూర్తి

లక్నో, డిసెంబరు 9:

చెరకుధర వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందనీ, త్వరలోనే ఒక నిర్ణయాన్ని తీసుకోడం జరుగుతుందనీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ఉత్తర ప్రదేశ్‌లో రెండు రోజులపాటు జరిపిన పర్యటన నిన్న పూర్తి అయింది. వివిధ ప్రాంతాలలో ఆరు పెద్ద బహిరంగసభలలో ఆమె ప్రసంగించారు.

లఖింపూర్, కేరీలలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, మిశ్రమ ప్రభుత్వం మూలకంగా గత ఏడాది యు. పి. లో చెరకు ఎక్కువ ధర వచ్చిందన్నారు.

''కేంద్ర ప్రభుత్వమే చెరకు ధరను నిర్ణయించినదనడం పూర్తిగా పొరబాటు అని ఆమె అన్నారు. పరిగణనలోకి తీసుకోవలసిన సమస్యలు చాలా వుండడంవల్ల కేంద్రంచెరకు ధరను తక్కువగా నిర్ణయించినదని ఆమె చెప్పారు. ఏమైనప్పటికీ చెరకు ధర వ్యవహారాన్ని కేంద్రం పరిశీలిస్తోందని త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోగలమని ఆమె చెప్పారు.

గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ టిక్కెట్టు మీద ఎన్నికై ప్రజలకు సేవ చేయడంకోసం గాక, స్వార్థం కోసం పార్టీని విడిచిన కొందరు తమ ప్రభుత్వం పతనానికి కారకులయ్యారని ఆమె అన్నారు. దేశస్వాతంత్ర్య సముపార్జన సమయంలో ప్రజలలో నెల్కొనివిరిసిన త్యాగ నిరతి, ఆర్థిక స్వాతంత్ర్య సాధనను కూడా జాగృతం కాగలదని తాను విశ్వసిస్తున్నానని ఆమె అన్నారు.

గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దెబ్బతిన్న బారైక్, లఖింపూర్, కేరీజిల్లాల్లో ప్రధాని మొత్తం 12 గంటల సేపు పర్యటించారు. ఈ మూడు జిల్లాలలోని 25 అసెంబ్లీ స్థానాలలో నాలుగు మాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి.

శ్రీమతి ఇందిరా గాంధి కొంతదూరం కారులోను, కొంతదూరం హెలికాప్టర్‌లోను ప్రయాణం చేసి మొత్తం 250 సైళ్ళు తిరిగారు. ప్రజలు వచ్చే మధ్యంతరపు ఎన్నికలలో యువ్వాయువుకు విచక్షణ జ్ఞానాన్ని అనుసరించి, సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల పార్టీకే వోటు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యం వచ్చిన పిదప ఎన్ని అవరోధాలు వచ్చినప్పటికీ, అందరి సహకారంతోను, కృతనిశ్చయంతోను దేశం మహత్తరమైన పురోగతిని సాధించినదని ఆమె అన్నారు. 1962 లో దేశ సరిహద్దులపై దాడి జరగడంతో, జన రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసుకోడానికి దేశం శక్తిని, వనరులను అటు మళ్ళించవలసి రావడంతో పురోగతి కొంత మందగించినదన్నారు.

మళ్ళీ దేశంపై దాడి జరగడంతో పురోగతికి మరల దెబ్బతగిలిందని ఆమె అన్నారు. అంతే కాకుండా ఎప్పుడూ కనీవినీ ఎరుగనటువంటి కరువు సంభవించినదని అయితే దేశం ఈ అగ్ని పరీక్ష లన్నిటికీ తట్టుకొని పాలాలోను, ఫ్యాక్టరీలోను ఉత్పత్తినిపెంచడం ద్వారా పురోగతిని కొనసాగించడం చెప్పుకోదగిన విషయమని ఆమె పేర్కొన్నారు.

ఒక సిద్ధాంతం, ఒక కార్యక్రమం లేని బహుళపక్ష ప్రభుత్వం రాష్ట్రానికి పురోగతిని, సౌభాగ్యాన్ని సాధించజాలదని ఆమె అన్నారు.

బారైక్, లఖింపూర్ కేరీ జిల్లాలను, కరువుతో ఘాతరాదని పై 4.84 కోట్ల రూపాయల ఖర్చులో నిర్మించిన 2748 అడుగుల వంతెనకు ప్రధాని ప్రారంభోత్సవం చేశారు.

గ్రామీణులు వోటు చేసే సమయంలో ఎందుకు పనికి రాని వగ్గాలవల్ల, నినాదాలవల్ల తప్పుత్రోవ పట్టరాదని ఆమె ఉద్బోధించారు.

హరిగోవాన్‌లో జరిగిన సభలో శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ, పెరుగుతున్న తరగతుల ఉద్ధరణ జరిగేవరకు నిజమైన పురోగతిని సాధించలేదని కాంగ్రెస్ భావిస్తున్నదని చెప్పారు.

సీతాపూర్‌లో నెహ్రూ కంటివైద్య సంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ, ప్రజలకు మంచి ఆరోగ్యం వుండేటట్లు చూసే బాధ్యత ప్రభుత్వ నైపుణ్యతే కాక ప్రజలకు కూడా వున్నదన్నారు.

మంత్రి శ్రీ లక్ష్మణ్ బాపూజీ

హైదరాబాద్, డిసెంబరు 9: మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ శనివారం 16 వ తేదీ సాయంత్రం ఢిల్లీ నుంచి రాజధానికి తిరిగివస్తారు.

శర్మపై పార్లమెంటరీ బోర్డు చర్య

(1 వ పేజీ తరువాయి)

క్కడు చెప్పారు.

పార్టీ నిబంధనావళి ప్రకారం సభ్యత్వం నుంచి సస్పెండ్ చేయడం తొలి క్రమశిక్షణ చర్య అని ఆయన చెప్పారు.

తొందరపడి ఎలాంటి చర్యను తీసుకోవద్దని హర్యానా కాంగ్రెస్ శాసనసభ్యులందరికీ శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేస్తూ, కాంగ్రెస్ టిక్కెట్‌పై శాసన సభకు ఎన్నికకావడంవల్ల, వారు పార్టీకి విధేయులుగా ఉండవలసివున్నదన్నారు.

శ్రీ శర్మపై ఇంకా కటిన చర్య తీసికోవలనే తమ ఉద్దేశమనీ, కాని నిబంధనల ప్రకారం మొదట సస్పెండ్ చేయాలనీ, తర్వాతి నిర్ణయాలను ఆ తర్వాత తీసుకోవాలనీ శ్రీ నిజలింగప్ప చెప్పారు.

శ్రీ శర్మను సస్పెండ్ చేయడంతోపాటు హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం నిరోధించడానికి ఏమైనా సూచనలు చేశారా అని ప్రశ్నించగా శ్రీ నిజలింగప్ప ఇలా చెప్పారు: ''లక్కడ ఇచ్చిపుచ్చిగా ఏమి జరుగుతుందో మాకు స్పష్టంగా తెలియదు. శ్రీ శర్మ వర్గంలో 12 మంది శాసనసభ్యులు ఉన్నారని కొందరు అంటున్నారు. మరి కొంతమంది శ్రీ శర్మలో ఉన్నవారు ఆరుగురు మాత్రమే అంటున్నారు. ఈ పూహాగానంపై ఆధారపడి చర్య తీసికొనే వీలు లేదు. పరిగణనలోకి వచ్చి చర్య తీసికొంటాం''

కాంగ్రెస్ పార్టీనుంచి రాజీనామా చేయాలో కొందరిని మంత్రివర్గంలోనికి తీసుకునే రీతిగా బన్సీలాల్‌ను మంత్రివర్గ విస్తరణకు పూనుకోవలసిందిగా కోరుతారా అని ప్రశ్నించగా, ముఖ్యమంత్రి ఏమి చేయదలచారో తాము చెప్పదలచుకోలేదన్నారు. ఆయన నేడు హర్యానా పరిస్థితిపై తమతో చర్చలు జరిపిన అనంతరం మాత్రమే చర్య తీసికొంటారన్నారు.

ఇండిపెండెంట్ శాసన సభ్యులను ఎవరి సలహా కాంగ్రెస్‌లో చేరడానికి అనుమతిస్తారు అని అడుగగా, కేంద్ర పార్లమెంటరీ బోర్డు యిదివరలో విధించిన షరతులకు లోబడి యిది జరగాలనీ, వారిని మంత్రులుగా తీసికొనడం గాని, మధ్యంతర ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ టిక్కెట్లు ఇవ్వడం గాని జరగదనీ చెప్పారు.

ఇక ముందు కాంగ్రెస్ అనుసరించే వ్యూహాన్ని గురించి ప్రశ్నించగా, ఇది చండీఘర్‌లోని పరిణామాలపై ఆధారపడి ఉంటుందన్నారు.

బోర్డు సమావేశం 45 నిముషాలపాటు జరిగింది. శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ వై. బి. చవాన్, శ్రీ జగ్‌జీవన్ రాం, శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ యీ సమావేశంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం నుంచి తమను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తీసుకున్న నిర్ణయంపై శ్రీ శర్మ వ్యాఖ్యానిస్తూ, ''ఇప్పుడు దీనికి అర్థంలేదు'' అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు 7 ఏండ్లలో పూర్తి

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 9

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావటానికి మరో 7 సంవత్సరాలు ఎడుతుందనీ, దీని నిర్మాణానికి ముదిలు రు. 45.75 కోటు వ్యయం అవుతుందని అంచనా వేయబడినదని, ఇప్పటి ఈ అంచనాలను సవరిస్తున్నట్లు, ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

వచ్చే మార్చినాటికి ప్రాజెక్టుపై నిర్మాణ వ్యయం రు 22 కోట్లు అవుతుందనీ, రాష్ట్ర నాలుగవ ప్రణాళిక ముసాయిదాలో రు 35 కోట్లు యీ ప్రాజెక్టుకు ప్రభుత్వం కేటాయించగా ప్రణాళికా సంఘం యీ మొత్తంలో 5 కోట్లు తగ్గించిందనీ, ప్రాజెక్టు ఇదివరకు అనుకున్నట్లు నాలుగవ ప్రణాళికలో పూర్తి కాదనీ, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి అడిగిన ప్రశ్నకుజవాబు చెబుతూ, ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం, ప్రారంభ కాలంలో ప్రభుత్వం ప్రపంచ వ్యాప్త టెండర్లను పిలిచిందనీ, అయితే టెండర్లు పెట్టిన వారందరూ ఎక్కువ మొత్తాలను కోరినందువల్ల, ప్రభుత్వమే యీ పనిని డిపార్టుమెంటల్‌గా చేయటానికి నిర్ణయించటం జరిగిందనీ, ముఖ్యమంత్రి అన్నారు.

పత్రికా ప్రతినిధుల నిర్ణయ సంఘాన్ని ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేస్తుందనీ, జన సంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ శ్రీమతి జె. ఈశ్వరీబాయ్‌కి తెలియ జేశారు.

ఈ విషయంలో ప్రభుత్వానికి సిఫార్సు చేయటానికి, ప్రభుత్వం జరుపబోయే రాష్ట్ర స్థాయి పత్రికా సమ్మేళనాన్ని కోరటంజరుగుతుందనీ మంత్రి అన్నారు.

ప్రయివేటు రంగంలో విశాఖపట్నంలో నెలకొల్పబడిన రెండవ ఎరువుల కర్మాగారం 1970 జూలై నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందని పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి తెలియ జేశారు.

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు, శ్రీ ఎ. రత్నారెడ్డి అడిగిన ప్రశ్నకుసమాధానంచెబుతూ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణానికి రు 8 కోట్లు అవుతుందనీ, ఏటా 2.5 లక్షల టన్నుల ఎరువులు ఉత్పత్తి జరుగుతుందనీ, శ్రీ సురుమూర్తి అన్నారు.

శ్రీ టి. శివయ్య అడిగిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు జవాబు చెబుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ స్కూటర్ల నిర్మాణానికి పెట్టుకొన్న దరఖాస్తును కేంద్ర ప్రభుత్వం త్రోసి పుచ్చినదని శ్రీ సురుమూర్తి అన్నారు.

రాష్ట్రంలో సూపెడ్స్ స్కూటర్ కర్మాగారం నెలకొల్పే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహిస్తున్నదని మంత్రి అన్నారు.

నల్లగుండంలో అమెరికా నూలు

(1 వ పేజీ తరువాయి)

లంపించారు.

రుత్తర లయ్యాలోక్ కూలం దగ్గరలో నల్గొండ చేయబడింది, సద్యభవిత సమద్రం లోని జనియల్ వారా లాంటి విభిన్న చర్యలు మేర్పోలో ప్రత్యేకమైన అమెరికా ప్రజలకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉత్తర పత్రాలు రాసేవారికి గల ప్రధానోద్దేశం ఇదేనని అన్నారు.

ఆసియా దేశాల అభివృద్ధి కృషి

బ్యాంకాక్ సమావేశంలో కొన్ని ప్రతిపాదనలపై చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 9: బ్యాంకాక్‌లో ఈ వారంలో సమావేశ మవుతున్న ఆసియా దేశాల ఆర్థిక మంత్రులు ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంస్థ సభ్య దేశాల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను, మంత్రివర్గ స్థాయిగా సంఘం రూపంలో ఒక ఉన్నతాధికార యంత్రాంగం ఏర్పాటు ప్రతిపాదనలను గురించి పరిశీలిస్తారు.

డిసెంబర్ 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ సభలో పాల్గొనేందుకు భారత వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ అప్పుడే బ్యాంకాక్ చేరుకున్నారు. వాణిజ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ నేడు బ్యాంకాక్ బయలుదేరి వెడుతున్నారు.

గత ఆరేండ్లలోను ఈ సమావేశం జరగడం ఇది మూడవసారి. ఈ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గం ఆసియా దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం ఇంత వరకు సాగించిన పరిశోధనలను సమగ్ర కార్యక్రమాలుగా రూపొందించడానికి చర్యలను సూచించ గలదని, వీటిలో వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణకు సంబంధించిన అంశాలు ఉండగలవని తెలుస్తోంది.

వివిధ రంగాలలో ఆసియా దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం ఇంత వరకు నిర్వహించిన పరిశోధనలు సభ్య దేశాల ప్రభుత్వ విధానాలపై ఎలాంటి ప్రభావం ఇంత వరకు కలిగించలేదని భారత ప్రభుత్వ వర్గాలవారు భావిస్తున్నారు.



మీ ఎడ్వర్టయిజుమెంటు ప్రకటనతో మీ వ్యక్తిగతమైన బహుమానమును పంపుదామనుకొంటుంటే, దానిని విమ్‌కో బుక్ మేచెస్ (అగ్గిపెట్టె) మీద పంపండి. అది మేనేజింగ్ డైరెక్టర్లనుండి గృహిణుల వరకు అందరికీ ఉపయోగపడుతుంది మరియు దాని ఒక్కక్కదానికయే ఖర్చు 3 పైసలు మాత్రమే.

ఒక పెట్టలో ఉండే 7,200 విమ్‌కో బుక్ మేచెస్ మీద మీ ప్రకటనను అచ్చువేయుటకు రు. 650/- మాత్రమే అవుతుంది.

WIMCO

ది వెస్టర్న్ ఇండియా మేచ్ కంపెనీ లిమిటెడ్,
ఇండియన్ మర్చంటైల్ చేంబర్స్, నికోల్ రోడ్,
బెల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

wimco/wi/169

బిన్నీవారి అసమానమైన సరికొత్త నూలురకాలు ఎక్కువ పన్నా షర్టింగులు వాడండి



నూలు విశిష్టతలోగాని నేతలోగాని ఎంతమాత్రము తీసిపోని బిన్నీవారు ఇప్పుడు ఐదు శ్రేష్టమైన నూలు షర్టింగులు అందజేస్తున్నారు.

ఓపల్, కాన్‌కార్డ్ & స్టార్‌లైట్ ప్లెయిన్-తెలుపు మరియు ఇతర చాయలలో విశిష్టమైన పాప్లినులు.

లస్టలిన్-క్రొత్త చెక్కుడిజైనులలో ముయిగా తడపబడ్డవి* మెర్సిరైజ్డ్ కావింపబడ్డవి. 89/91 సెంటీమీటర్ల పన్నాలలో లభిస్తాయి.

AUTHORISED STOCKIST OF BINNY FABRICS

ఈ సైన్‌బోర్డును ప్రదర్శించే బిన్నీ అధికార వియుక్త డీలరువద్దనుండి మీ అవసరాలు కొనండి కోండి.

*Registered user of the 'SANFORIZED' Trade mark

బిన్నీ-బట్టలకు పెట్టినది పేరు

బెంగళూరు ఆర్డినెన్స్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగళూరు 23.
బిన్నీ & కో లిమిటెడ్, మద్రాసువారి అంగసంస్థ.

BM 4805

బిర్లాలకు 437.5 కోట్ల ఆస్తులు

1963-64 నుంచి రు. 144.8 కోట్లు పెరుగుదల: రాజ్యసభలో ఫకరుద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 9

బిర్లాల ఆస్తులు 1963-64, 1966-67 సంవత్సరాల మధ్య 144.8 కోట్ల మేరకు పెరిగాయని పారిశ్రామిక కార్యకలాపాల శాఖ సహాయ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

డాక్టర్ (శ్రీమతి) మంగళాదేవి తల్వార్ అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ అహ్మద్ సమాధానమిస్తూ, 1963—64 లో బిర్లాల ఆస్తుల విలువ 292.7 కోట్ల రూపాయలుగా వున్నదని, 1966—67 నాటికి ఆ మొత్తం 437.5 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఈ పెరుగుదల 49 శాతంమేరకు సంభవించినదన్నారు. అయితే యిది తాత్కాలికమైన అంచనా అని చెప్పారు.

దేశంలోని పరిశ్రమ ప్రముఖ పారిశ్రామిక సంస్థల ఆస్తుల వివరాలను కూడా ఆయన వెలియజేశారు. షాపూజీ, సన్‌ఫర్‌లాల్, లార్సన్ టూబ్రో, టాటా బర్డ్ హిగ్గిన్స్, కామానీ, జె. కె. సింఘానియా సంస్థలు యిందులో వున్నాయి.

టాటా సంస్థల ఆస్తులలో మాత్రం 1963—64 నుంచి ఏ మాత్రం పెరుగుదల లేదని ఆయన అన్నారు.

1963—64 లో టాటా ఆస్తులు 417.7 కోట్ల రూపాయలుగా వున్నాయి. 1966—67 లో అవి 416.3 కోట్ల రూపాయలకు తగ్గిపోయాయి.

1963—64 లో క్రింది సంస్థల ఆస్తులు ఈవిధంగా వున్నాయి: షాపూజీ—రూ. 67.7 కోట్లు, సన్‌ఫర్‌లాల్—149.6 కోట్లు, లార్సన్—టూబ్రో—12.1 కోట్లు, మన్సాంటోస్ రూ. 22.2 కోట్లు, బర్డ్ రూ. 48.9 కోట్లు, కామానీ రూ. 60.1 కోట్లు, సింఘానియా రూ. 59.2 కోట్లు.

1965 లో కంపెనీల చట్టం అమలులోకి వచ్చినది అదిగా ఈ సంస్థల ఆస్తుల పెరుగుదల శాతం దిగువవిధంగా వున్నది. బిర్లాలు—5.5, సన్‌ఫర్‌లాల్ 2.7, లార్సన్, టూబ్రో 0.2, మార్టిన్ బర్న్ 0.3, బర్డ్ 0.8, సాహూ జైన్ 1.2, కామానీ 1.0, సింఘానియా 1.0.

ఈ సంస్థలన్నింటి ఆస్తులు కలిపి 700.5 కోట్ల రూపాయలుగా వున్నాయి. ప్రముఖ సంస్థల ఆస్తులలో యివి 12.5 శాతంగా వున్నాయి.

1947 నుంచి ప్రభుత్వ సంస్థల ఆస్తుల వాడ గవర్నరు పేట [illegible] లో పెరుగుదల శాతం ఎంత వున్నదని శ్రీమతి తల్వార్, శ్రీ రాజనారాయణ్ అడిగారు. కంపెనీల చట్టం 1956లో వచ్చినందువల్ల, అంతకు ముందు పరిశ్రమలు రాష్ట్రాల అజ్మాయిషీలో వున్నందువల్ల తాను సమాచారం యివ్వలేదని మంత్రి జవాబిచ్చారు.

ఏమైనా పారిశ్రామిక లైసెన్సింగ్ విధాన వివరణ సంఘం నివేదిక రెండునెలల్లో రాగలదని, దానివల్ల కంపెనీల ఆస్తుల వివరాలు తెలియగలవని, సంఘం నివేదికను సభవారికి అందజేస్తామని ఆయన చెప్పారు.

బిర్లాలు 1961—62, 1965—66 మధ్య 3.3 కోట్ల రూపాయలను ఆర్థిక సహాయసంస్థలకు ఋణాలుగా యిచ్చారని, మఫత్‌లాల్ సంస్థ 14.3 కోట్ల రూపాయల ఋణాలను యిచ్చిందని ఆయన అన్నారు.

—:o:—

అల్లుని హత్య

మూలపాడు సమీపంలో దారుణ సంఘటన

విజయవాడ, డిసెంబరు 9: ఒకరు తమ యిద్దరు కుమారులు సహాయంతో తమ అల్లుణ్ణి చంపివేసిన దుర్మరణం నేడు ఇక్కడ పోలీసు వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఇందుకు ఏర్పాటు చేసుకున్న టాక్సీ వారు ప్రయివేటు యీ ముగ్గురినియిక్కడ కంట్రోల్ రూములో పోలీసు అధికారులకు స్వాధీనంచేసినట్లు తెలియవచ్చింది.

ఈ ముగ్గురూ జజ్జూరువెళ్లి అక